
గోతెలుగు.కామ్

చక్కటి కుటుంబ వార పత్రిక

# ఏప్రిల్ 2013

# కథలు




పరమానందం జీవితం పరమాన్నంలా సాగిపోయింది ఇన్నాళ్ళూ..కాదు కాదు... ఇన్నేళ్ళూ. వేసిన జీడి పప్పులన్నీ తన విస్తర్లోనే పడితే! ఇహనేం!! పరమానందం పరిస్థితే అదే!!

ఉన్నట్టుండి నీకు షుగర్ వచ్చిందోయ్..రేపట్నుంచి స్వీట్లు తినకూడదని డాక్టర్లు అంటే జీవితంలో సడెన్ బ్రేక్ పడ్డట్టు.. పరమానందం పరిస్థితి తారుమారైంది, పెళ్ళాం తాయారు డిక్లరేషన్ తో.

అమ్మో ! అమ్మో! నా పరువేం కావాలి విని గుండెలు కొట్టుకున్నాడు. తాయారు తాను పెళ్ళి చేసుకుంటానంటొంది. సమస్య చిన్నది కాదు. ముసిరిన క్యుములోనింబస్ మేఘాలతో కారు చీకట్లు కమ్ముకొన్నట్లుంది అతడి భవిష్యత్తు. నిజంగా తాయారు మళ్ళీ పెళ్ళాడితే, తను "పెను చీకటాయె లోకం..చెలరేగే నాలో శోకం ..విషమాయె మా ప్రేమా..విధియే పగాయె "పాత గోల్డెన్ హిట్ పాడుకోవాల్సిందే.!!

పక్కింటి జగన్నాధం చెవిలో చెప్పుకున్నాడు మెల్లిగా." నా పెళ్ళాం పెళ్ళాడుతానంటోందిరా!"అని. అదిరిపడి 'అదేంటి?' అన్నాడే కానీ, మారు మాట ఏం మాట్లాడాలో తోచలేదు. ఎంచేతంటే,, పరమానందం భార్య తాయారమ్మ ఏం చేసినా జగన్నాధం భార్య అలివేలు ఖచ్చితంగా అదే చేస్తుంది. వాళ్ళింట్లో కాఫీపొడి, పాల ప్యాకెట్ బ్రాండ్ మారాయంటే, వీళ్ళ ఇంట్లోనూ మారాల్సిందే.

తాయారు రాత్రుళ్ళు చీర కట్టడం మానేసి నైటీలు వేస్తోందంటే, అంతే! అలివేలూ అలాగే దర్శనమిస్తుంది.

కనుక ఈవాళ పక్కింటి తాయారు పెళ్ళాడతా అంటే, రేపు తన భార్య అలివేలు నోటి వెంటా అదే మాట వినవలసి వస్తే!.. వామ్మో. కొంప కొల్లేరే.. భయం చుట్టుకొంది జగన్నాధానికి. ధైర్యం తెచ్చుకొని, ఏదో చిన్న విషయాల్లో అంటే పోనీలే, అని ఉదాసీనంగా ఉన్నాడు గానీ.. ఈ సీరియస్ సమస్యని పెద్దది కానీయకూడదు, పరమానందం ఇంట్లోనే సమసిపోవాలి అని నిర్ణయించి ఆ దిశగా ఆలోచించాడు జగన్నాధం.

"పిల్లలలక్కూడా పెళ్ళిళ్ళు అయి రిటైరైన ఈ మలి వయసులో మళ్ళీ పెళ్ళా? ఇంతకీ మీకు ఏ విషయంలో బెడిసిందోయ్? ఏంటట? విడాకులిస్తుందా? పిల్లలు ఏమనుకొంటారూ!! ఇన్నేళ్ళూ సంసారం చేసిన ఆవిడకు పతియే ప్రత్యక్ష దైవం అని ఆ మాత్రం తెలిదా?" ఊదరగొట్టసాగాడు...

నువ్వొకడివి..అర్భకపు ముఖం వేసుకొని నోరు వెళ్ళబెట్టుకొని చూస్తూ నుంచుంటావు. నాలుగు ప్రశ్నలు తగిలించావా? పుట్టింటికి పోతానని బెదిరిస్తోందా?" జగన్నాధం ప్రశ్నల పరంపరకి పరమానందం దగ్గార సమాధానం లేదు. " ఈవాళ రాత్రికి తిరగబడు. ప్రశ్నించు...విడాకులిస్తానని బెదిరించు.. ఎవరిని పెళ్ళాడతానని అంటోందో అడుగు.." యింకా ఏమేమి ప్రశ్నలు సంధించాలో బాగా నూరి పోసాడు జగన్నాధం. చివరగా "రేపు వచ్చి ఏమైందో చెప్పు" ముక్తాయించాడు కూడా.

ఇలాంటి మొగుడూ పెళ్ళాల విషయాల్లో తనే ఏదో తోచిన నిర్ణయం తీసుకోవాలి గానీ, పక్కింటి వాడి సలహాలతో కాపురం నిలుస్తుందా..జగన్నాధం దగ్గరకు మేటర్ తీసుకొని పోయి తప్పు చేసానేమోననే అపరాధ భావన వెంటాడింది కాసేపు.

పక్క మీద పడుకొని తాయారు తాపీగా పుస్తకాలు తిరగేస్తోంది." ఏవిటోయ్ తాయారూ ఎదురింటి లావణ్యతో నువ్వు పెళ్ళి చేసుకోబోతున్నావని చెప్పావట?" పరమానందం గొంతు వణికింది. "అవును చెప్పాను, తప్పా? చేసుకోబోతున్నానని మీతో కూడా చెప్పాకే చెప్పాను" అంది నవ్వుతూ. మళ్ళీ నవ్వుతూ, మీరు మాత్రం పక్కింటి జగన్నాధం గారికి చెప్పలేదూ? అనడిగింది తాయారు. పరమానందం పెళ్ళాం కొంగు చాటు మనిషి. ఎవరితోనైనా గొడవ పడితే పెళ్ళాం డాలు లాగుండేది. ఇపుడు ఆ డాలుతోనే యుద్ధమాయె! జగన్నాధం గాడు అలివేలమ్మకి మేం మాట్లాడుకొన్నదంతా చెప్పేసి ఉంటాడు... జగన్నాధం అడగమన్న ప్రశ్నలన్నిటికీ సమాధానం రాబడదాం అనుకొంటే, వేయబోయే ప్రశ్నలన్నీ ఒకటొకటీ వరసగా తనే చెప్పేస్తుందేమో.... గొణుక్కోసాగాడు.. అలాగని ఊర్కోలేదు.

ధైర్యం తెచ్చుకుని, "మనవళ్ళని ఎత్తుకునే వయసులో పెళ్ళాడతావ? విడాకులిస్తావా?" అడిగాడు. స్వరం పెరిగింది. " ఏం కారణం చూపెడతావ్..దేనికైనా ఒక హద్దూ పద్దూ ఉండాలి. సిగ్గుగా లేదూ!" ఏం చేయలేక ఆమె ఆత్మస్థైర్యం దెబ్బతీసి లొంగదీసుకోవాలనుకొని కోపాన్ని కక్కాడు పరమానందం. తాయారు అను నిత్యం నడి నెత్తికి నవరత్న తైలం పూస్తుంది. ఆ ప్రభావంతో " చల్ల చల్లని కూల్ కూల్ "గా వుంది "నేను పెళ్ళి చేసుకొనేదేనబ్బా..రెండో ఆలోచనే లేదు. డిసైడ్ అయిపోయా."నంది. " ఒసేవ్! నీకూ నాకూ కొన్ని విషయాల్లో బేధాభిప్రాయాలుండొచ్చు... అంత మాత్రం చేత నన్నొదిలేస్తావా..." బేరానికొచ్చాడు వేరే దారి లేక.

"మిమ్మల్నొదిలి ఎక్కడికి పోతానండీ..అయ్యో అవేం మాటలూ" తాయారు జాకెట్లోంచి మగళసూత్రాలు తీసి కళ్ళకు అద్దుకొంది. నిన్నొదలనంటుంది - పెళ్ళాడతానంటుంది ! పరమానందానికి లాజిక్ అంతు చిక్కలేదు. కంఫ్యూజన్ ఇంకా ఎక్కువైంది.

***

పక్కరోజు జగన్నాధం ముఖం చూడడానికి పరమానందం ఇష్టపడలేదు. నిన్న తొందరపడి వీడితో వాగకుండా ఉండాల్సింది. ఇంటి వ్యవహారం నడి రోడ్డుకి ఎక్కేలాగుంది. వాడిపుడు " రాత్రి ఏమైంది? నీ పెళ్ళాం పెళ్ళెప్పుడు ? డేట్ ఫిక్స్ అయ్యిందా? అని జోక్ చేయగలడు. అందుకే మొహం చాటేసాడు.

***

ఇప్పుడిక్కడ టైం ఎంతా తాయారు అడిగింది కొడుకు శ్రీరాంని. రాత్రి పది అయ్యిందమ్మా..మీకు ఉదయం ఎనిమిది కదా!

శ్రీరాం కి న్యూజెర్సీలో ఉద్యోగం."అమ్మా" ఆప్యాయంగా పిలిచాడు తల్లిని 'ఏరా' అంది ఇంకా ఆప్యాయంగా. 'నాన్నగారు దేనికో

కంగారు పడిపోతున్నారు.. దేనికి? తండ్రితో మాట్లాడినప్పుడు ఏదో విషయంలో తల్లిదండ్రులు గొడవ పడ్డట్టు గమనిమంచాడు శ్రీరాం. ' ఓ అదా, చిన్న విషయమేలేరా, రేపటికి సాల్వ్ అయిపోతుంది. అంది.

ఓకే అమ్మ, టేక్ కేర్.. బై! చెప్పాడు కొడుకు. చాటుగా విన్న పరమానందానికి 'చిన్న విషయం'అనేసరికి చిర్రెత్తింది. యిప్పటికే చిందులు తొక్కుతున్న పరమానందం, తాయారు కొత్తగా "ఏవండోయ్ శ్రీవారూ పేపర్లో యాడ్ ఇచ్చాను. రేపు వస్తుంది.. ప్రకటన చూడండి" అనేసరికి ఇక తట్టుకోలేక హైదరబాద్ లో ఉన్న లక్ష్మి ప్రసన్నకు ఫోన్ చేసి విషయం అంతా చెప్పేసాడు. అంతే, సాయంత్రానికల్లా లక్ష్మి ప్రసన్న తన కూతురుతో పాటూ ఇంట్లోకి దిగింది. కాసేపయ్యాక మెల్లగా అమ్మను మాటల్లోకి దించింది. తండ్రిని పక్క గదిలో పెట్టి తలుపు లాక్ చేసింది.

"ఏవిటే అమ్మా...నాన్నతో హాస్యాలాడుతున్నావా? నువ్విప్పుడు పెళ్ళి చేసుకోవడం ఏవిటే?

"అవును, అన్నాను, చేసుకొంటాను"

"అవ్వవ్వ! నవ్విపోతారే"

'పోనీ' అంది నవ్వుతూ...

అమ్మ మాట్లాడిన తీరు చూస్తే యిట్టే తెలిసిపోతోంది. అమ్మలో ఏ దోషమూ లేదని అర్ధమయింది.

తాడుని చూసి పాము అనుకొని భ్రమసినట్లు - భోళామనిషి నాన్నగారి భయమేకానీ, విషయం లేదని గ్రహించి, నాన గది తలుపు తీసి రమ్మంది.

నాన్నోవైపూ-అమ్మోవైపూ!! నడీ మధ్య ప్రసన్న - తీర్పు చెప్పే న్యాయ మూర్తిలా. సీరియస్ గా ముఖం పెట్టి అమ్మ వైపు చూస్తూ అడిగింది. "ఏమే అమ్మా..నాన్నతో నువ్వు పెళ్ళడతా అన్నావట..నిజమేనా?!

"ఎన్నిసార్లు చెప్పిస్తారే. అన్నాను..అడ్వర్టైజ్ మెంట్ కూడ ఇచ్చానని చెప్పానుగా!"

విసిగిపోయి ఉన్నా పరమానందం విషాదవదనం చూసి కూతురికి జాలేసింది. నాన్నకు దగ్గరగా వచ్చి బుగ్గ గిల్లింది"ఓ పిచ్చి నా నాన్నా     అమ్మ నేనుపెళ్ళి చేసుకొంటాను అని ఇంతలా తెగేసి చెబుతోంది. యాడ్ కూడా యిచ్చానంది. మీరు అడిగితే మిమ్మల్ని వదిలి ఎక్కడికి వెళ్తానని కూడా అంది కదా! అమ్మ పెళ్ళి చేసుకొంటానంటే బాధ పడ్డారు, భయపడ్డారు. ఆందోళన పడ్డారే కానీ ఆమె పదేపదే ఆ మాట ఎందుకు అంటోందో ఆమె మనసుకు దగ్గరై కనుక్కొన్నారా? ఆ ప్రయత్నం మీరు చేయలేదు. అందుకే ఈ అపోహ." కళ్ళలో నీళు సుళ్ళు తిరుగుతున్న తండ్రిని అమ్మకు చేరువగా చేర్చి ప్రశ్నల పరంపర మళ్ళీ సంధించింది.

"నువ్వు యింతకీ అంత రెవల్యుషనరీ డెసిషన్ కి ఎందుకు వచ్చినట్లో వివరంగా చెప్పు!" ప్రేమ, అధికారమ్ మేళవించి ప్రశ్నించింది ప్రసన్న.

"ఆ! ఏవుందీ...ఒకరు ఆర్చేదా...తీర్చేదా...ఈ ప్రాబ్లెం ఇంటింట ప్రతి ఇంటా వుండేదే. కాకపోతే మనింటో కాస్త ఎక్కువ!"

ఏమిటేమిటీ...చెప్పు చెప్పు.. ఇంట్రెస్టింగ వుంది!" ప్రసన్న ఆసక్తిగా ఆమెకేసి చూసింది.

!మీ నాన్న రిటైరై నాలుగేళ్ళు అయ్యిందా..ఏం లాభం! ఎన్నిసార్లు చెప్పి చూసాను.. ఏమన్నా విన్నారా...మారారా?"


నాన్నతో నీకు ఇబ్బంది ఎక్కడే?" అంది ఆయన ఒట్టి సాదాసీద మనిషి అని సర్టిఫై చేస్తూ.

" మీనాన్న యింట్లో ఎక్కడ తీసిన వస్తువు అక్కడే పెట్టమంటే పెట్టనే పెట్టరు.. అన్నీ అస్తవ్యస్త చేస్తారు.పోణీఏ సాయంత్రమో, ఉదయాన్నో ఇల్లు సర్దుతారా అంటే - లేదే, వాకింగ్ అనో మీటింగ్ అనో తప్పించుకుపోతారు. ఆయన రిటైర్ అయ్యీ నాకేం ప్రయోజనం! పైగా స్నేహితులకు ఫోన్ చేసి మరీ పిలుస్తారు. వాళ్ళు రాగానే, ' ఏమేవ్,టిఫిన్లు చెయ్," అని ఆర్డర్లు. ఖర్చు పెరిగిపోతోంది మగడా అంటే పట్టించుకోరు. బజారుకెళ్ళి యింటి సామాన్లు నేనే తెచ్చుకోవాలి. బట్టలు ఉతకాలి. అంట్లు తోమాలి. వంటలు వండాలి. వేడి వేడిగా వండి పెట్టాలి. టీలు, కాఫీలు వేళకు ఇవ్వాలి. వచ్చిన ఫ్రెండ్సుకూ యివ్వాలి! అబ్బబ్బో...నేను చేయలేనమ్మా....నా వల్ల కాదు. మన ఏరియలో పని మనుషులూ దొరకరు. దొరికినా నాలుగు రోజులు పట్టుమని రారు." ష్!!" అంటూ కంటిన్యూ చేసింది తాయారు.

మీ నాన్నతో పాటూ నేనూ ఉద్యోగం చేసి రెండేళ్ళ క్రితం రిటైర్ అయ్యానా..నేనేం గానుగ ఎద్దును కాను. నేనూ మనిషినే! రిటైర్ అయిన మాగాడూ తీరి కూర్చుని యిది తే, అది తే, అంటాడు. చచ్చేదాకా చాకిరీ చేసే కాంట్రాక్ట్ అంటేనే పెళ్ళి ఆడదానికి. నాకీ పన్లోంచి రిటైర్మెంట్ అక్కర్లేదా చెప్పు లక్ష్మీ!!"

అమ్మ ఆవేశంలో అర్ధం వుంది. తాయారు చెప్పుకుపోతోంది... " అందుకే ఓ నిర్ణయానికి వచ్చాను. నేను ఈ బంధం నుండి రిటైర్ అవుదామనుకొంటున్నాను. పెళ్ళి చేసుకోందామనుకొంటున్నాను. యాడ్ ఇచ్చిందీ అందుకే.!"ధీమాగా సూటిగా చెప్పేసింది తాయారమ్మ.ఇంకా..మగాడు పెళ్ళి చేసుకొనేది పెళ్ళాం చేత పన్లు చేయించుకోడనికేగా..యిక ఏ పనులూ చేసే పరిస్థితిలో నేను లేను. నాలోనూ ఓపిక సన్నగిల్లింది.. ఏం! మగాడికేనా పెళ్ళాం? ఈ వయసులో నాకూ పెళ్ళాం కావాలి. నన్ను చూసుకొంటూ యింటి పన్లు - వంట పన్లలో సహాయపడే అమ్మాయి కావాలి. నెలకు పదివేలు ఇస్తానని యాడ్ ఇచ్చా!!" అంది. విస్తుపోయి వింటోంది అమ్మ తెగువకి.

" అన్ని పనుల్లో నాకు చేదోడు వాదోడుగా వుండబోయే అమ్మయినే నా అర్ధాంగి గా తలచుకొని 'నేను పెళ్ళాడుతున్నానని హాస్యమడానంతే!! అనేసరికి ఢాం అని పడిపోయిన పరమానందం- ప్రసన్న నీళ్ళు చల్లగా చల్లగా కాసేపటికి గానీ తేరుకోలేదు!!!




చర్మవ్యాధి నిపుణుడు డాక్టర్ పశుపతికి తల కొట్టేసినట్టుగా ఉంది. హైదరాబాద్ పంజాగుట్ట సెంటర్ లో పశుపతి డెర్మటాలజి క్లినిక్ పెట్టి సరిగ్గా నెలరోజులైంది. భారీ పబ్లిసిటీతో క్లినిక్ ప్రారంభించిన కారణంగా రెండో రోజు నుండే పేషెంట్స్ రావడం మొదలైంది. విచిత్రం ఏమిటంటే ఈ నెలరోజుల వ్యవధిలో దాదాపు ఇరవై మంది ఒకే రకమైన చర్మవ్యాధితో అతని దగ్గరకు వచ్చారు. అందరికి ముఖం మీద ఎర్రటి దద్దుర్లు... విపరీతమైన దురద! తనకున్న పరిజ్ఞానాన్నంతా ఉపయోగించి మంచి మందులే ఇచ్చాడు. కానీ గోడకు కొట్టిన బంతుల్లా మూడో రోజే మళ్ళీ ప్రత్యక్షమయ్యారు. తానిచ్చిన మందుల వల్ల ప్రయోజనం ఏమీ లేదనే కంప్లయింట్ తో! ఫస్ట్ ఇంప్రెషన్ ఈజ్ ద బెస్ట్ ఇంప్రెషన్ అంటారు. వీళ్ళ రోగం కుదర్చకపోతే ఇక తన ప్రాక్టీస్ గోవిందా! అనిపించింది పశుపతికి. అతనికి ఈ మధ్యనే పెళ్ళి అయింది. కొత్త కాపురం! కొత్త క్లినిక్!! అంతా హ్యాపీ హ్యాపీగా సాగిపోతున్న సమయంలో ఈ కొత్త సవాల్ ఎదురైంది. అసలు ఈ ఎలర్జీకి కారణం అంటూ ఏమిటో తెలిస్తే మందు ఇవ్వొచ్చు. కానీ అదే అంతు చిక్కకుండా ఉంది.

ఈ స్కిన్ ఎలర్జీతో పశుపతి దగ్గరకు వచ్చిన వాళ్ళంతా ఉద్యోగస్థులు. అందరూ పంజాగుట్ట పరిసరాల్లో పనిచేస్తున్నారు. అందుకే స్కిన్ ఎలర్జీ రాగానే పక్కనే ఉన్న పశుపతి క్లినిక్ కు వచ్చారు. వీళ్ళంతా హిమాయత్ నగర్, నారాయణ గూడా, బర్కత్ పురా,

విద్యానగర్ పరిసర ప్రాంతాల్లో ఉంటున్నారు. అందరికీ ఏదో ఒక ద్వి-చక్రవాహనం ఉంది. గతంలో ఈ రకమైన స్కిన్ ఎలర్జీతో బాధ పడ్డారా అంటే అదీ లేదు. ఒకేసారి వీళ్ళందరినీ ఈ మాయ రోగం ఎలా ఎటాక్ చేసిందో పశుపతి కి అర్థం కాకుండా ఉంది. ఈ కొత్త జబ్బు గురించి పాత పుస్తకాలను తిరగేస్తుంటే భార్య పార్వతి ఫోన్ చేసింది. ఏదో పని మీద అమ్మవాళ్ళ ఇంటికి వచ్చానని, క్లినిక్ క్లోజ్ చేయగానే తనని పికప్ చేసుకుని వెళ్ళమని చెప్పింది. పశుపతి ఉండేది జుబ్లీహిల్స్. అత్తగారు ఉండేది తిలక్ నగర్ లో. మనసు బాగోకపోవడంతో వెంటనే అత్తగారింటికి బైలు దేరాడు పశుపతి.

బైకు మీద బైలు దేరాడన్న మాటే కానీ అతని మనసు మాత్రం పేషెంట్స్ కు వచ్చిన స్కిన్ ఎలర్జీ మీదనే ఉంది. అదే ఆలోచనతో సోమాజిగూడ చౌరస్తా చేరాడు. అక్కడ నుండి లెఫ్ట్ టర్న్ తీసుకుని ఫ్లైఓవర్ ఎక్కాడు. సాయంత్రం ఆరుగంటలు కావస్తోంది. హుస్సేన్ సాగర్ మీద నుండి చల్లని గాలి వీస్తోంది. ముఖాన హెల్మెట్ కూడా లేదేమో... ఎంతో హాయిగా అనిపించింది.ఫ్లై ఓవర్ దిగగానే ఎడమ వైపు నక్లెస్ రోడ్, కుడివైపు ప్రసాద్ ఐమాక్స్... కానీ బైకును తిన్నగా పోనిచ్చాను. ఎన్టీయార్ గార్డెన్ దాటి, లుంబిని పార్క్ ఎంటర్ అవుతుండగా చల్లటి నీటి తుంపర మొఖాన్ని తాకింది. 'ఇదేమిటీ వర్షం మొదలైందా' అనుకుంటూ పైకి చూశాడు. ఆకాశం నిర్మలంగా ఉంది. మేఘాలూ లేవు. అది వర్షం కాదని, హుస్సేన్ సాగర్ లో పర్యాటకులను ఆకర్షించడానికి పెట్టిన ఫౌంటెన్స్ నుండి వచ్చిన నీళ్ళని అర్థమైంది. ట్రాఫిక్ పెద్దగా లేకపోవడంతో త్వరగానే అత్తవారింటికి చేరాడు.

కాలింగ్ బెల్ కొట్టగానే తలుపు తీసిన అత్తగారు పశుపతిని చూసి నోరెళ్ళబెట్టింది. విషయం ఏమిటో పశుపతికి అర్థం కాలేదు. బూట్లు విప్పి ఇంట్లోకి అడుగుపెట్టగానే భార్య పార్వతి మంచినీళ్ళతో ఎదురొచ్చింది. పశుపతిని చూడగానే... 'ముఖం నిండా ఆ ఎర్రటి దద్దుర్లేమిటీ' అని అడిగింది కంగారుగా! భార్య ఏమంటుందో పశుపతికి ఆ క్షణాన అర్థం కాలేదు. వెంటనే బెడ్ రూమ్ లోని డ్రెస్సింగ్ టేబుల్ దగ్గర కెళ్ళాడు. అద్దంలో ముఖం చూసుకుంటే నిజంగానే ముఖం మీద ఎర్రటి దద్దుర్లు! సరిగ్గా అప్పుడే పశుపతికి దురద పుట్టడమూ మొదలైంది. ఒక్క క్షణం గడిచిన కాలాన్ని రివైండ్ చేసుకున్నాడు. వెంటనే జేబులోంచి సెల్ ఫోన్ తీసి జి.హెచ్.ఎం.సి. లో పనిచేస్తున్న స్నేహితుడికి ఫోన్ చేశాడు. అటువైపు నుండి తన ప్రశ్నలకు సమాధానం రాగానే... ఇల్లు అదిరిపోయేలా 'యురేకా' అంటూ అరిచాడు పశుపతి.


మర్నాడు డాక్టర్ పశుపతి స్కిన్ ఎలర్జీ తో తన దగ్గరకు వచ్చిన పేషంట్లందరికీ కబురు పంపాడు. నెలరోజులుగా నానా బాధలు పడుతున్న వాళ్ళంతా టెంషన్ గా సాయంత్రం ఆరున్నరకు పశుపతి ముందు వాలారు.

వారిని ఉద్దేశించి ''డియర్ ఫ్రెండ్స్... ఒకే రకమైన స్కిన్ ఎలర్జీతో బాధపడుతున్న మీ అందరికీ ఒక శుభవార్త. మీ వ్యాధికి కారణం తెలిసింది. నా అంచనా ప్రకారం ప్రతీ రోజు మీరు పంజాగుట్ట నుండి హుస్సేన్ సాగర్ మీదుగా ఇళ్ళకు వెళుతున్నారు. సాగర్ మీదుగా వచ్చే చల్లని గాలిని హాయిగా ఆస్వాదిస్తున్నారు. అందులో తప్పులేదు. అయితే నెల రోజుల క్రితం మన కార్పొరేషన్ వారు పర్యాటకుల్ని ఆకట్టుకునేందుకు హుస్సేన్ సాగర్ లో భారీ ఫౌంటెన్స్ ఏర్పాటు చేశారు. రోజూ సాయంత్రం ఆరు నుండి పదిగంటల వరకూ అవి పనిచేస్తున్నాయి. అవే మీ పాలిట శత్రువులుగా మారాయి. హుస్సేన్ సాగర్ లోని కలుషితమైన నీరు ఆ ఫౌంటెన్స్

ద్వారా ప్రతి రోజూ మీ ముఖాల మీద పడుతోంది. దానివల్లే మీకు స్కిన్ ఎలర్జీ వచ్చింది. ఏ పొల్యూషన్ వల్ల వచ్చే ఎలార్జీకైనా మందు ఉందేమో కానీ, హుస్సేన్ సాగర్ నీటి వల్ల వచ్చే స్కిన్ ఎలర్జీకి మాత్రం లేదు. నాకు తెలిసి దీనికి మూడు పరిష్కారాలు ఉన్నాయి. ఒకటి హుస్సేన్ సాగర్ లో కలుషితమైన నీటిని శుభ్రపరచడం. అది మన వల్ల, ప్రభుత్వం వల్ల కానీ అయ్యే పనికాదు. ఇక రెండోది మీరు లుంబినీ పార్క్ రూట్ ను అవాయిడ్ చేస్తూ, లకడీకపూల్ మీదుగా ఇంటికి వెళ్ళడం. ఇక మూడోది మీ ముఖానికి హెల్మెట్, చేతులకు గ్లవుజెస్ తొడుక్కోవడం. దట్సాల్!!' అంటూ డాక్టర్ పశుపతి గాడంగా ఊపిరి వదిలాడు. అతని ఎదురుగా కూర్చున్న పేషెంట్స్ అందరి ముఖాలలోనూ ఓ గొప్ప రిలీఫ్!!

ఇప్పుడు హుస్సేన్ సాగర్ ఫుట్ పాత్ మీద పల్లీలు అమ్మేవాళ్ళ కంటే హెల్మెట్లు అమ్మేవాళ్ళే ఎక్కువ కనిపిస్తున్నారు.

సర్వేజనా సుఖినో భవంతు!!




ఆమె చల్లని వెన్నెలలా ప్రకాశించింది...తను జీవించి వున్నందుకు గుర్తుగా ఆమె శ్వాసించడమే కాదు ..ఆమె పాదాలు నాట్యం కూడా చేసాయి విచిత్రమేమంటే ఆమె మరణించే వరకు ఎవరికీ ....చివరకి కన్న కూతురికి కూడా ఆమెకు కాన్సర్ వుందని తెలియదు .ఆమెకు కాన్సర్ ఎప్పుడు మొదలయిందో ... ఎప్పుడు దాన్ని ఆమె గుర్తించారో ...ఏ డాక్టర్ దగ్గరికి వెళ్లి చూపించుకున్నారో , వాళ్ళు ఏమి చెప్పారో ....ఎందుకు వైద్యం తీసుకోలేదో ఎవరికీ తెలియ లేదు.

పేద, మురికి వాడలో బడి పెట్టబోతున్న ఓ సామాజిక కార్యకర్త కు సహాయంగా ఒక నాట్య ప్రదర్శన ఇస్తూ ...ప్రదర్శన ముగింపు దశలో ఆమె తడబడిందని...అది గమనించిన గాయని వెంటనే పాట ఆపడంతో అవాక్కయిన ఆమె నెమ్మదిగా నాట్య భంగిమ నుండి అతి నెమ్మదిగా నేలపై రాలుతున్న తారలా వాలిపోయిందని ...కోమాలోకి వెళ్ళిన ఆమెను డాక్టర్లు బ్రతికించలేక పోయారని, అయితే రక్త పరీక్షలో నే ఆమెకు కాన్సర్ వున్నట్లు గ్రహించిన వాళ్ళు ఆశ్చర్యానికి లోనయినట్లు తెలిసింది.
ఒక్కగానొక్క కూతుర్ని దూరంగా చదివిస్తూ ఎప్పుడూ నాట్య ప్రదర్శనలు ఇస్తూ..ఒంటరిగా జీవించే ఆమె జీవితం ఒక మిస్టరీగా

ముగిసింది.

ఆమె అభిమానిగా ..అరాధకురాలిగా నేను మాత్రం ఆమె జీవితాన్ని తెలుసుకో దలిచాను...ఆమె మరణానికి ..ఆమె తన అనారోగ్యాన్ని దాచడానికి ఇంకా తను జీవించే అవకాశాన్ని కూడా తెలుసుకునే ప్రయత్నం చేయక పోవడం గురించి కాదు నా ఆసక్తి... అది ఎలా ఆమెకు సాధ్యమయిందో తెలుసుకోవాలనిపించింది ...అంతటి సంయమనం, అంతటి నిభాయింపు, నిగ్రహం, మరణం పట్ల నిర్భయం, మమతల పట్ల నిర్లిప్తత,ఎలా సాధ్యమయిందో తెలుసుకోవాలనిపించింది .... ఆమె అంజలి! ఆమె మహా ప్రస్థానంతో ... నా ప్రస్థానం మొదలైంది.

అంజలి గారి కూతురు యామినిని కలవడానికి వెళ్లాను. అంజలిగారిని చివరి గా నేను చూడలేదు. మా పరిచయం అయిన నాటి నుండి ఆమె ఒక్క నాట్య ప్రదర్శన కూడా నేను చూడకుండా వుండలేదు...కాని ఆ రోజు ధృవ్ కు చాలా బాగాలేదు. ఆస్తమా చాలా తీవ్రంగా ఉండింది ...వాడ్ని చూస్తుంటే ...ఏ నిముషంలో ప్రాణాలు పోతాయేమో అనిపించింది..తరువాత వాడికి ఆరోగ్యం కొంచం మెరుగైనా, వాడ్ని వదిలి ప్రయాణం చేయడానికి సాహసించ లేకపోయాను. అలా అంజలి గారి ఆఖరి నాట్య ప్రదర్శన చూడలేక పోయాను. ఆమె ఆఖరి ప్రయాణం కూడా చూడలేకపోయాను. అయినా నేను ఆమెను అలా నిర్జీవంగా చూడలేను... నిరంతరం జాలువారే జలపాతం లాంటి ఆమెను నిశ్చలంగా చూడగలనా?

"ఇదెలా జరిగింది ...యామిని? కనీసం నీ దగ్గర కూడా దాచారంటే ..నేను నమ్మ లేక పోతున్నా ..అసలు అమ్మకు తెలియదా తనకా జబ్బు వున్నట్లు ..మొదటే కనుక్కొని వుంటే అమ్మను కాపాడుకునే వాళ్ళం కదా! "

"లేదక్కా నాకేమి చెప్పలేదు .. కొంచం బరువు తగ్గినట్లు అనిపిస్తే అడిగాను ...కొంచం బరువు తగ్గాలి .... అంది . కొన్ని సింప్టంస్ తెలుస్తాయి ..ఎందుకో మరి తెలియ లేదు....నేను డాక్టర్ గా వుండి తెలుసుకోలేకపోవడం ..ఎందుకో..బాధగా వుందక్కా .."యామిని దుఃఖంతో మాట్లాడ లేక పోయింది.

ఏమిచెప్పి ఓదార్చా లో అర్థం కాక మౌనంగా వుండిపోయా .

"అక్కా అమ్మకు బాల కృష్ణ అనే చిన్న నాటి స్నేహితుడున్నాడు ..అమ్మ చనిపోయినప్పుడు అన్ని చేసింది బాలు అంకులే ..ఆయనకు తెలిసి వుంటుంది..అమ్మకు అంకుల్ కు మధ్య రహస్యాలు వుండవు ......! నువ్వు తెలుసక్కా అంకుల్ కు. అడిగారు కూడా ఆ రోజు .. మీ అమ్మకు చాలా ఇష్టం కదా మైత్రి అంటే అన్నారు ..కాని మీ ఇంటికి కాల్ చేస్తే బాబుకు బాగాలేక హాస్పిటల్ లో వున్నారని చెప్పారు, పేపర్లో, టీవీలో చూస్తారులే అనుకున్నా !అదే జరిగింది ".

"నేను బాల కృష్ణ గారిని కలుస్తాను యామిని .."

"ఖచ్చితంగా కలవండి.. నేను ఇంక హైదరాబాదు రాలేను .. మీరే రావాలి నా దగ్గరకు "కన్నీళ్లు తుడుచుకుంటూ అంది యామిని.

"నేనున్నాను...యామిని నీకు .. అలా అనకు నేను వస్తానులే"

బాలు గారి అడ్రెస్ ..ఫోన్ నంబర్ తీసుకున్నా, యామిని తో సెలవు తీసుకుంటూ .

చెన్నై నుండి హైదరాబాదు రైలెక్కాను, అంజలి గారితో ..నా అనుబంధం నా కళ్ళలో మెదిలింది

నాకు నాట్యమంటే ప్రాణం.చిన్నప్పుడు నాట్యం నేర్చుకునే దానికి నేను చేసిన ప్రయత్నం నా అనారోగ్యం కారణంగా విఫల మయ్యాయి, కానీ నాట్య ప్రదర్శనల్ని చూడడానికి మాత్రం తప్పకుండా వెళుతుండేదాన్ని. మొట్టమొదటిసారి రవీంద్ర భారతిలో అంజలి గారి నాట్య ప్రదర్శన చూసాను... విశ్వమోహినిలా తరంగం చేస్తున్న ఆమెను చూసి ముగ్ధురాలిని అయ్యాను. సినిమాల్లో లాగా ఆమె అద్భుత నాట్యం చూసి ఎవరూ చుట్టుకోలేదు నేను తప్ప. నన్ను అబ్బుర పరిచింది ఆమె వయసు. ఆమెకు నలభై పైనే వయసు అని తెలిసాక నాకు మరింత ఆశ్చర్యం కలిగింది. ఆమె అందమైన వదనానికి చక్కటి శరీరాకృతి ఆమె నాట్యానికి మరింత శోభనిచ్చింది. అమ్మాయికి నాకే ఆమె సౌందర్యం అద్భుతంగా అనిపించింది, మరి మగవాళ్ళకు ఆమె సౌందర్యం ఎంత గొప్పగా వుండి వుంటుందో మరి! అంజలి గారితో పరిచయం పెరిగింది. ఆమె రెడ్డీస్ లాబ్ లో సైంటిస్టుగా జాబ్ చేస్తూ నాట్యప్రదర్సనలు ఇస్తుంటారు ..ఒక్కరే వుంటారు. ఒక్కదాన్నే వుంటాను అనడం తో నేను ఆమె భర్త గురించి అడగ లేదు. హాల్ లో వున్న అందమైన అమ్మాయి ఫోటో చూస్తుంటే ..

“నా కూతురు" అన్నారు ..

"మీలాగే వుంది. మీదే చిన్నప్పటి ఫోటో అనుకున్నా" అన్నాను.

"చెన్నైలో చదువుతోంది .. మెడిసిన్ ఫైనల్ ..ఆమె చదువంతా చెన్నైలోని మా అమ్మ వాళ్ళింటి లోనే జరిగింది, నేను వుద్యోగం, ప్రోగ్రామ్స్ అంటూ తిరుగుతుంటాను కదా !" నవ్వారు.

వీలు చిక్కినప్పుడల్లా నాట్యానికి సంబంధించిన పుస్తకాలు అంజలి గారి దగ్గరినుండి తెచ్చుకుని చదివి ఇచ్చేదాన్ని,అంజలి గారు వేరే కళాకారుల ప్రోగ్రాంలకు నన్ను తనతో కూడా తీసు కెళ్ళేవారు. అందర్నీ అభిమానించేవారు, ఇతర కళాకారుల గొప్పతనాన్ని ఎంతో నిగర్వంగా, ప్రేమగా మెచ్చుకునేవారు,ఆమె గొప్ప కళాకారిణి అయినా ఆమెకు చాలా మంది అభిమాన నాట్య కళాకారులుండే వారు. అన్ని రకాల నాట్యం గురించి అనర్గళంగా మాట్లాడేవారు. మా కాలేజికి గెస్ట్ లెక్చరర్ గా పిలిచినప్పుడు నాట్యం గురించి అంజలి గారు ఇచ్చిన ఉపన్యాసం అందర్నీ ముగ్ధుల్ని చేసింది. ఆమె రూపం, ఆమె జీవన విధానం, నన్ను చాలా ఇంప్రెస్ చేసేది, ఆమెను ఒక దేవతలా ఆరాధించేదాన్ని, ప్రతి రోజూ అంజలి గారికి మా పెరటి తోటలో పూచే పువ్వుల్ని అమ్మతో మాల కట్టించి తీసుకెళ్ళేదాన్ని. అవి తీసుకుంటూ ఆ పువ్వుల కంటే అందంగా నవ్వేది.

అంజలి గారి కూతురు యామిని వచ్చినప్పుడంతా ఎక్కువ నాతోనే గడిపేది ఈ సారి కూడా అంజలి గారు ఇండో జర్మన్ ప్రోగ్రాం కు తయారవుతూ నన్ను యామిని ని సంతోషంగా ఉంచే బాధ్యత పెట్టారు ...పదిరోజులు ... పది క్షణాల్లా గడిచిపోయాయని చెప్పింది యామిని. అంజలి గారి లాగానే యామిని కూడా...చాలా అందమైనది ... ప్రముఖ నాట్య శిరోమణి యామిని కృష్ణ మూర్తి అభిమానిగా తన కూతురికి ఆ పేరు పెట్టుకున్నారు. కాని యామినికి నాట్యం ఎందుకు నేర్పించలేదంటే..నవ్వి ఊరుకున్నారు. యామిని కూడా నవ్వి "వదిలేయ్... మనకు నచ్చింది మనం చేసుకుందాం.." అంది. వాళ్ళ మాటలలో ఏదో మర్మం ఉందనిపించేది . కానీ నాకు వాళ్ళ వ్యక్తిగత జీవితం పై ఆసక్తి వుండేది కాదు....కానీ ఏదో వుంది...అంజలిగారి జీవితంలో ఏదో అపశృతి వుంది, లేకపోతే ... ఆ ఆలోచనల లోనే కలత నిదురపోయా...

హైదరాబాద్ రాగానే , ధ్రువ్ కు ఒక ముద్దు ఇచ్చేసి, బయలుదేరా బాలకృష్ణ గారింటికి ...! అమ్మ వారిస్తున్నా విన లేదు. ప్రయాణపు బడలిక ఒక ప్రక్క, అంజలి గారి ఆకస్మిక మరణం చేసిన గాయంతో నిద్రలేని రాత్రులతో నిజానికి నేను చాలా..నిస్సారంగా నిరాశగా వున్నాను, ఎక్కడ పడి పోతానో దారిలో అనిపించింది నాకే ....కానీ పట్టుదల నన్ను ముందుకు నడిపించింది .బాలకృష్ణ గారికి ముందే ఫోన్ చేశా, ఆయన నా కోసం బయటే వేచి వున్నారు. ఇద్దరం వాళ్ళ తోటలో కుర్చీలు వేసుకుని కూర్చున్నాము.

"మైత్రి..నీవంటే అంజలికి చాలా ఇష్టం ..ఎంత ఇష్టమంటే ..నిన్ను తన కూతురిలాగా ప్రేమించింది .నిజానికి తనకూతురి కంటే నిన్నే ఎక్కువ ప్రేమించింది ...అందుకే తన నాట్య శాస్త్రానికి సంబంధించిన పుస్తకాలు ...తన కాస్ట్యూమ్స్, మెడల్స్ ఇతర బహుమతులు ,నాట్యానికి సంబంధించిన ప్రతి వస్తువు నీకే ఇవ్వమన్నారు...అంతే కాదు తన ఇల్లు కూడా నీకే రాసారు ."

"అదేంటి సర్ .అంజలి గారికి తను చనిపోతారని ముందే తెలుసా.... !"వణుకుతున్న నా గొంతులోంచి కష్టమ్మీద మాట వచ్చింది

ఆయన తల ఊపారు .

నా కళ్ళలోంచి కన్నీ రాగలేదు..

"మీకు  కూడా తెలుసా!"

ఆయన  మళ్ళీ తల ఊపారు.

"అదేంటి  తెలిసి ఆమెకు  వైద్యం కూడా ఇప్పించకుండా "....నాకు దుఃఖం ఆగలేదు చాలా సేపు ఏడ్చాను యామినిని ఓదార్చడం లో గట్టిగా వున్నాను ,ఇంట్లో బయట ఎక్కడ కూడా నిగ్రహాన్ని పోగొట్టుకోలా కానీ ఆమె నన్ను తన వారసురాలిగా అంగీకరించడం తో నా దుఃఖం రెట్టింపయింది.ఎంతసేపు ఏడ్చానో నాకే తెలియ లేదు. నా ఎదురుగా శిలలా వున్న అతని కళ్ళలో సైతం తడి .

"చెప్పండి సర్ ఎందుకు మీరు  వైద్యం ఇప్పించ లేదు...అంజలి గారి కి జీవితంమీద అంత గౌరవం వుండేది ఆమె ఎందుకు మరణాన్ని అంత అవలీలగా అంగీకరించారు? "

"జీవితాన్ని ప్రేమించింది కాబట్టే చివరి వరకు అంత సంతోషంగా ఉండింది.. మరణాన్ని కూడా అంతే సహజంగా తీసుకుంది...ఆమెకు తెలుసు కాన్సర్ కిచ్చే కీమో థెరపి ఎంత భయంకరమో !అంతేకాదు అది తన ప్రియమైన వాళ్లకు ఎంత బాధాకరమో !అందరి కళ్ళలో సానుభూతి ని ఆమె భరించలేదు.ఎంత వైద్యం తీసుకున్నా, ఆ జబ్బు నయమయే  అవకాశాలు తక్కువే అని తనకు తెలుసు ...నాకూ తెలుసు ..నాకెంతో ప్రియమైన నా స్నేహితురాలి కి నచ్చి నట్లు చేయాలనుకున్నా...ఆమెకు చివరి వరకు నాట్యం చేయాలనే కోరిక  ఉండింది, అది నెరవేర్చుకుంది ."

"సర్..యామిని కి తండ్రి లేడా?" అనుకోకుండా అడిగేశాను.

"వున్నాడు ..అయితే అతని నీడ కూడా యామిని పై పడకుండా అంజలి కాపాడుకుంది ....అంజలి నాట్యం చూసి ఆమెను ప్రేమించి పెళ్లి చేసుకున్న అతను..పెళ్ళయ్యాక ఆమెను నాట్యం మర్చిపోమన్నాడు. అతన్ని ఒప్పించడానికి శత విధాల ప్రయత్నించింది..కానీ విన లేదు...కొద్దికాలం నాట్యం మానేసింది.వుద్యోగం మానేయమన్నాడు, అదీ మానేసింది ..కానీ అతను దుర్వ్యసనాలకు లోనయ్యాడు. అంజలిని బాగా బాధించేవాడు ..కానీ ఎవరికీ తెలియజేసేది కాదు. యామినిని మాత్రం అతని కి దూరంగా ఉంచింది. అప్పుడు నేను వైజాగ్ లో ఉండేవాడ్ని , అతని గురించి వేరే స్నేహితుల ద్వారా తెలిసింది.  అతన్ని వదిలి తన  తల్లిదండ్రుల  దగ్గరికి వెళ్లి పొమన్నాను. నవ్వి వూరుకుంది. తర్వాత అతను అంజలి ని విడిచి వేరే ఆమెతో వున్నాడు.అప్పుడు కూడా తన ధోరణిలో మార్పు రాలేదు. కానీ ముందు చేస్తున్న వుద్యోగం లోనే  చేరింది ..వాళ్ళు నాట్య ప్రదర్శనకు అనుమతించే షరతుమీద.  నా సలహాల్ని వినలేనందుకు నాకొక ఉత్తరం రాసింది అంజలి...ఇదిగో చదువు ..ఇది అంజలి ఫిలాసఫీ.

" బాలూ ...,

క్షేమం .నిన్న నువ్వు చెప్పిన దాని గురించి ఆలోచించా ! కానీ..జీవితం నాది కదా నీకు నచ్చినట్లు ఎలా ఉండగలను ? నీవు నా ప్రాణ మిత్రుడివి  అయినా.. నీ సలహా పాటించలేను.అన్ని ప్రేమలకు సుఖాంతం వుండక్కరలేదు.అసలు నా దృష్టిలో ప్రేమ అనే ప్రవాహానికి అంతమే లేదు ..నీవు ఆత్మలకు మరణం లేదని నమ్ముతావే ,,నేను ప్రేమకు మరణం లేదని నమ్ముతాను.అతని ప్రేమ ఈ రోజు నాకు లభించలేదని నేను బాధపడ్డం లేదు. ప్రేమ పర్యవసానం ఏదైనా ప్రేమ స్వరూపం ఒకటే.  అది వాగ్దానాల్ని నమ్ముతుంది,అవి నేరవేరాయా లేదా అన్న నిరాశకు ,అనుమానానికి అది లోను

కాదు .అతను భౌతికంగా నావాడు కాదు ..నా దగ్గర లేడు..వేరే స్త్రీ దగ్గరే వున్నాడు కానీ అతని పట్ల నా ప్రేమ ద్వేషంగా మారితే అతనికేమీ నష్టం లేదు.అది అతని కేమీ హాని చేయదు ..అతన్ని దండించడం ,శిక్షించడం వద్దు .విడాకులిచ్చి భౌతిక మైన బంధాన్ని తెంచు కోగలం.. కానీ అతనిపై నాకున్న ప్రేమ నిశ్చలమైంది. అతను నాకు మోసం చేసినా ,నన్ను త్యజించినా అతని పట్ల నాకు వ్యతిరేకత లేదు ..రాదు ..నా విలువ గ్రహించి నా చెంతకు చేరినా ..అతను గ్రహించకముందే నేను మరణించినా నాకు తేడాలేదు .ఇది హేతుబద్ధమైన ఆలోచన కాకపోవచ్చు ,చదువుకున్న అమ్మాయిని అయివుండి ఇలా మానసిక దౌర్బల్యానికి లోనుకావడం నిన్ను అందరిని బాధించవచ్చు కానీ ఇది నా ప్రవృత్తి . నా ఆనందానికి హేతువు ప్రేమనివ్వడమే ..తీసుకోవడం కాదు ...ఆశించడం వలన నిరాశ, నిరాశ నుండి నిర్వేదం, నిర్వేదం నుండి నిస్పృహ... ఇదే దుఃఖానికి హేతువు. దుఃఖం నా దరి చేర రాదంటే ప్రేమించడం ఒక్కటే మార్గం . ప్రేమ తన దిశను,మార్గాన్ని మార్చుకుంటుంది దాన్ని నీవు ఇలాగే వుండాలని నిర్దేశించలేవు .కేవలం ప్రేమను పొందిన క్షణాల్ని జ్ఞాపకంగా దాచుకోగలం .దాన్ని ఎవరూ దొంగిలించలేరు. కాలం వాటిని మరుగు పరచలేదు .సంతోషం వెలుగుతున్న క్రొవ్వొత్తిలాంటిది...అది ఆరిపోయేలోగా మరొక క్రొవ్వొత్తి వెలిగించాలి ..లేకపోతే చీకటి లాంటి దుఃఖం రాజ్యం చేస్తుంది ...అతను లేని నా జీవితాన నాట్యమే నా జీవిత భాగ స్వామి.


అర్థం చేసుకుంటావు కదూ !

నీ అంజలి

కన్నీళ్ళతో మసక బారిన కళ్ళతో అలాగే చదివాను ఉత్తరాన్ని ..ఆమె లో చెలరేగే ప్రతికూల స్పందలన్నిటిని (నెగటివ్ ఎమోషన్స్) తన నృత్యించే పాదాల క్రింద అణచివేసింది; ...శివ తాండవం లో ఆమె ప్రతి అడుగు ఆమె నమ్మకం పై అతను చేసిన దుశ్చర్య పై; మహిషాశుర మర్ధనిగా ఆమె చేసిన కరాళ నృత్యం ఆమెలోని కోపం ,ద్వేషం అసూయ లాంటి అవాంఛిత భావనలపై . ఆ వెలుగులు విరజిమ్మే వదనం వెనక విషాదం ..విషాదాన్ని వినోదంగా మార్చిన ధన్యజీవి ఆమె ...ప్రేమస్వరూపం మార్చుకోదు..దిశను మార్చుకుంటుంది ...ఎంత గొప్పవేదాంతం ...!

"సర్ ..అంజలి గారి నాట్యానికి సంబంధించిన వస్తువుల్ని నాకిచ్చారు చాలు... ఆమె నాకు జీవితం పట్ల నిజమైన అవగాహన కలిగించారు ...మనం కోల్పోయిన వాటికంటే ..మనకు వున్న అదృష్టాల్ని మనం మననం చేసుకోవాలి ...ఆ ఇల్లు నాకు చెందడం అన్యాయం అది ఆమె వారసురాలైన యామినికి చెందనివ్వండి...."

"మైత్రీ...నాట్యం పట్ల నీకున్న మక్కువ అంజలికి తెలుసు ...అందుకే ఆమె ఆశయాల్ని నీవు నేరవేర్చగలవనే అంత విశాలమైన ఆ ఇల్లు నీకు రాసారు .పై భాగమంతా నీవుండేందుకు..క్రింద అంతా నృత్య కళాశాల కోసం. దాన్ని ఉచితంగా నడప డానికి వీలుగా ఒక ట్రస్ట్ ఆధీనం లో డబ్బును కూడా దాచింది ...దాన్ని నీవు ఆదర్శవంతంగా నడపగలవని అంజలి విశ్వాసం.యామిని ని మానవాళికి ఉపయోగపడే ఒక మంచి డాక్టర్ ను చేయాలనే తనకోరిక నెరవేరింది .నృత్యకళాశాల నడపడానికి నీవు..తన వారసురాలివి .నా స్నేహితురాలి ఆశయాల ఆచరణలో నేనుకూడా వున్నానమ్మా ! వెళ్లిరా !"కళ్ళలో తడిని తుడుచుకుంటూ..నన్ను




సుందరరామయ్య ఆస్తుల వివరాలు బయటకి పొక్కగానే యావత్ రాష్ట్రం ముందు ముక్కున వేలేసుకుంది. ఆ తర్వాత తేరిగ్గా ఆశ్చర్యంతో కళ్ళింతలు చేసుకుని రెప్పలు వేయడమే మరిచిపోయింది. "ఇది కలో ....నిజమో?" తేలని సందిగ్ధతతో దిక్కు తోచని స్థితిలో పడిపోయింది.

రెండ్రోజులుగా రాష్ట్రంలో సంచలనం సృష్టించిన అతి పెద్ద వార్త అది.

ఈ న్యూస్ తాటికాయంత అక్షరాల్తో పత్రికల్లో పతాక శీర్షికలుగా.... ఎలక్ట్రానిక్ మీడియాలో హాఫెనవర్ ప్రోగ్రామ్ ల రూపేణా ప్రాచుర్యం పొంది తద్వారా అశేష జనాన్ని విశేషంగా ఆకర్షించింది. దాంతో.... ఏ ఊళ్ళో ఎక్కడ ఏ నలుగురు గుమికూడినా అక్కడ

అనివార్యంగా సంభాషణల మధ్యలో సుందరరామయ్య ఆస్తుల చిట్టా చర్చకు వచ్చి చేరేది.

ఆ క్రమంలో సుందరరామయ్యకు 'జై ' కొట్టేవాళ్ళు కొందరైతే .... 'ప్చ్...!' అంటూ ప్రగాఢ సానుభూతి ప్రకటించేవాళ్ళు మరికొందరు.

'ఇదేం డెమోక్రసీ... వట్టి భయోక్రసీ' అంటూ నోటికొచ్చిన తిట్లూ శాపనార్ధాలతో వర్తమాన సమాజాన్ని చిత్రిక పట్టేవాళ్లు కొందరైతే... 'మంచి మనుషులకు రోజులా ఇవి?' అంటూ తూర్పారపట్టేవాళ్లు మరికొందరు. 'కర్ర ఉన్నవాడిదే బర్రె... డబ్బు ఉన్నవాడిదే రాజ్యం' అంటూ లోకరీతిని వ్యక్తపరిచేవాళ్లు ఇంకొందరు. "సుందరరామయ్య ఆస్తులు కేవలం ఇవేనా... ఎవరికీ తెలియనివి ఇంకేమైనా ఉన్నాయా" మీడియాని తమ కాల్స్ తో ఠారెత్తించే నిత్య శంకితులు మరికొందరు.

ఏం తిన్నాడో... ఎలా ఉన్నాడో ఇరుగుపొరుగుకి తెలీకుండా ఇన్నాళ్ళూ గుట్టుగా, గుంభనగా రోజులు వెళ్లమార్చిన సుందరరామయ్య బతుకిపుడు బస్టాండ్ అయింది. పేట్రేగిపోయిన 'ఫోర్త్ ఎస్టేట్' ప్రచారం పుణ్యమాని వేడివేడి పకోడీ లాంటి వార్తగా మారి రచ్చరచ్చ అయింది. జనం నోళ్ళలో పడిన అప్పడం, వడియంలా నజ్జు నుజ్జయింది.

పదిహేనేళ్ళుగా ప్రయిమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న సుందరరామయ్య ఇంకా అద్దె ఇంట్లోనే కాపురముంటున్నాడు. నిద్రలోనైనా సొంతింటి కల కనేందుకు సాహసించలేని అర్భకుడైన ఆయన ఇప్పటికీ ప్రతి నెల చివర్లో కుటుంబావసరాల కోసం నూటికి అయిదు రూపాయల చొప్పున వడ్డీకి అప్పులు చేస్తూనే ఉన్నాడు. అంతేకాదు... ఆయన పిల్లలిద్దరూ గవర్నమెంట్ స్కూళ్ళలో చదువుతున్నారు. వాళ్ల చదువులకయ్యే కొద్దిపాటి ఫీజుల్ని సైతం సకాలంలో చెల్లించలేని దుర్భర దారిద్ర్యంలో సుందరరామయ్య నానా అవస్థలు పడుతున్నాడు.

ఇక, ఆయన బ్యాంక్ బాలెన్స్... 'జీరో'. ఇలాటి 'దరిద్రనారాయణుడు' ఎన్నికల్లో ఎలా పోటీ చేస్తాడు? పోటీ చేసినా ఎలా ప్రచారం చేస్తాడు?

' బతికున్నంతకాలం నలుగురితో మంచిగా ఉన్నా, లేకున్నా చనిపోయిన తర్వాత మోసేందుకు కనీసం నలుగురైనా వెంట వచ్చేలా బతకాలి' అని మనకో సామెత. దాన్నే కాస్త ఇటుగా మారిస్తే... ఎన్నికల్లో అభ్యర్థుల్లో ఒక్కడిగా బరిలోకి దిగి పోటీ చేస్తున్నా... ప్రచారంలో తన వెంట కనీసం నలుగురినైనా తిప్పుకోగలిగే నేర్పు, ఓర్పు ఉండి తీరాల్సిందే. అయితే... ఈ బక్కచిక్కిన బడిపంతులు స్కూల్లో చదువుకునే పిల్లల్ని తన వెంట తిప్పుకుందామనుకున్నా... వాళ్లకి అసలు ఓటు హక్కు కూడా లేదే? వందల కోట్లకు పడగలెత్తిన వ్యాపారాలను తలపించే విధంగా ఎన్నికలు జరుగుతున్న ఘనత వహించిన ఈ అతిపెద్ద

ప్రజాస్వామ్య దేశంలోని... ఈ బడిపంతులు పోటీ చేసి నెగ్గగలడా?

ఇప్పుడిదే మిలియన్ డాలర్ల ప్రశ్న. ఔను... సుందరరామయ్య అసెంబ్లీకి పోటీ చేస్తున్నాడు. అతడి దరిద్రంలాగే ప్రజలకు ఇదీ సంచలన వార్తే.

" రాజకీయాలు కుళ్ళు కల్మషాల్తో నిండిపోయాయంటూ నిత్యం విమర్శిస్తూ వెలివేయడం కంటే... ఆ రంగాన్ని ప్రక్షాళన చేసేందుకు సమాజంలోని అన్ని వర్గాల వాళ్ళూ రావాలి - సుందరరామయ్యగారి లాగ'. రేపటి తరాన్ని తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ఆయన... వర్తమాన రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేక్రమంలో ఇతోధికంగా తనవంతు సేవ చేయాలనే సంకల్పంతో ఈ రంగంలోకి ప్రవేశించారు" ఓ ప్రచారసభలో చెప్తున్నాడు ఫణిభూషణరావు. నిన్నటి వరకూ ఆ నియోజకవర్గానికి ఆయనే ఎమ్మెల్యే. మారిన రాజకీయ సామాజిక సమీకరణల నేపధ్యంలో ఫణిభూషణరావు పోటీ చేయలేని పరిస్థితి సంభవించగా... ఆ అవకాశం సుందరరామయ్యని అనూహ్యంగా వరించింది.

ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత ఓ రోజు సాయంత్రం సుందరరామయ్యగారింటికి ఓ వ్యక్తి వచ్చి - "ఎమ్మెల్యే గారు ఉన్నపాటున మిమ్మల్ని తీసుకురమ్మన్నారు" అన్నాడు.

" ఎందుకు?" అడిగాడు సుందరరామయ్య తడబడుతూ.

"ఏమో... తెలీదు. ముందు మీరు రండి. విషయాలన్నీ అక్కడే తెలుస్తాయి" అన్నాడు వాడు.

స్కూల్ ఫంక్షన్లలో ఫణిభూషణరావుకి సుందరరామయ్య చాలాసార్లు ఎదురుపడ్డాడు. ఒకట్రెండుసార్లు మాట్లాడాడు. ఓ పంద్రాగస్ట్ కి తను ప్రసంగపాఠం ఎమ్మెల్యే తప్పుల్తో చదవడంతో తీవ్రమనస్తాపానికి లోనైన అనుభవం కూడా అతనికుంది. నిజానికి ఆ ఎమ్మెల్యే తన దగ్గర చదివే విద్యార్థి అయి ఉంటే... ఆవేశంగా అతడి రెండు చెవులూ మెలేసి... గోడకుర్చీ శిక్షవేసి... చేతి బెత్తానికి పనిచెప్పి చావచితకబాదేవాడు. ఇలా బాగా గుర్తుండే రెండు మూడు సంఘటనలు మినహా ... ఫణిభూషణరావుతో వ్యక్తిగత సంబంధబాంధవ్యాలు, స్నేహాలు, కలుసుకుని మాట్లాడే సందర్భాలు సుందరరామయ్య జీవితంలో లేనేలేవు.

'అయినా... బతకలేని ఈ బడిపంతుల్తో ఈ నియోజకవర్గపు ఎమ్మెల్యేకి పనేంటి చెప్మా! ఇపుడెందుకిలా పిలిచాడు?" ఆలోచిస్తూనే తనకోసం వచ్చిన వ్యక్తిని అనుకరిస్తూ ఎమ్మెల్యేగారింటికి వెళ్ళాడు సుందరరామయ్య.

"రండి... రండి" ఎదురు వచ్చి మరీ సుందరరామయ్యని గట్టిగా బలంగా కౌగలించుకున్నాడు ఫణిభూషణరావు. 'బహుశా.. అలనాటి ధుర్యోధనుడి కౌగిలి కూడా అచ్చం ఇలాగే ఉండేది కాబోలు" ఆ బిగికౌగిలి పట్టు సదలేవరకూ గాలి కూడా పీల్చలేని అసహాయతని అనుభవిస్తూ అనుకున్నాడు సుందరరామయ్య.

"ఏం తీసుకుంటారు... బ్రాందీ, విస్కీ, రమ్, చలిగాలులు వీస్తున్న ఇలాంటి సాయంత్రాల్లో వెచ్చగా అవి గొంతు దిగుతుంటే అక్కడెక్కడో ఉన్న స్వర్గం ఏదో సాక్షాత్తూ మన ముంగిట్లోకి వచ్చివాలుతుంది..." మధ్యాహ్నం తాగింది ఇంకా దిగలేదు కాబోలు... ఎర్రెర్రని కళ్ళతో చెప్తున్నాడు ఫణిభూషణరావు. అంతలోనే తను మాట్లాడుతోంది తప్పని గ్రహించినట్లున్నాడు - "మన్నించండి. పొరపాటు మాట్లాడినట్లున్నాను. ఎంతైనా మీరు పిల్లలకి బళ్ళో పాటాలు చెప్పే పంతుళ్లు కదా. ఇలాంటి పానీయాలకు... వ్యసనాలకు ఆమడ దూరంలోనే ఉంటారు. ఏదో బుద్ధి తక్కువై వాగేసాను..." అంటూ తనపక్కనున్న పనివాడివేపు చూపుమరల్చి- "ఓరేయ్? అయ్యగారికి ఓ ప్లేట్లో జీపిపప్పు పకోడి తీసుకురా" ఆదేశించాడు.

"అవన్నీ ఇపుడెందుకండి" మొమాటంగా అన్నాడు సుందరరామయ్య. వచ్చిన పనేదో ఆరా తీసి అక్కడ్నుంచి త్వరత్వరగా బయటపడదామనుకుంటున్నాడతను. అయితే... ఆ ఆలోచనల్నే మాత్రం పట్టించుకోని ఫణిభూషణరావు " దోరగా వేయించి... కాస్త కారం, మసాలా దట్టించిన జీడిపప్పు పలుకు ఒక్కోటి నోట్లో వేసుకుంటూ అన్ని విషయాలూ మాటల్లో దొర్లించేస్తున్నాడు. ప్రతివాక్యం చివర్న - "బొత్తిగా లోకం పాడైపోయింది పంతులుగారూ" అంటూ ముక్తాయింపు ఇస్తున్నాడు. ఇంతలో జీపిపప్పు పకోడి వచ్చింది. అంతకుముందు అన్నట్లుగానే సుతారంగా ఒక్కటంటే ఒక్కపలుకుని తీసుకుని అమాంతం నోట్లో వేసుకుని లొట్టలు వేస్తూ - "విలువలు పెంచేందుకు మీరెందుకు రాజకీయాల్లోకి రాకూడదూ?" అడిగాడు ఫణిభూషణరావు.

" నేనా... " ఆశ్చర్యంగా అడిగాడు సుందరరామయ్య.

" ఔను.. మీరే! తరగతిగదుల్లోనే భావి భారతపౌరుల్ని తీర్చిదిద్దే మీరే... ఈ సమాజాన్ని బాగుచేసేందుకు ఎందుకు నడుం బిగించకూడదూ" అడిగాడు ఫణిభూషణరావు. రాజకీయాలంటే తనకిష్టమేనని... విద్యార్ధిదశలో తానూ క్రియాశీలకపాత్ర పోషించానంటూనే... ప్రస్తుతం ఆరంగంలోకి వచ్చే ఆలోచన తనకు లేదని సుందరరామయ్య వినయంగా... వివరంగా చెప్పిచూసాడు. అయితే... తాను పట్టిన కుందేలుకి మూడేకాళ్లనే మొండివాడైన ఫణిభూషణరావు - "సుందరరామయ్య రాజకీయాల్లోకి రావడం ఈ నియోజకవర్గ ఓ చారిత్రిక అవసరమని" తేల్చేసాడు. తప్పనిసరిగా రాజకీయాల్లోకి రావాల్సిందేనని ఆహ్వానించేసాడు. పోటీ చేసే ఆర్ధిక స్తోమత లేదని బెంగపడొద్దని... నామినేషన్ దాఖలు దగ్గర్నుంచి ప్రచారంలో ప్రతి బాధ్యతని దగ్గరుండి తాను పర్యవేక్షిస్తానని మాట ఇచ్చేసాడు. తనకు బదులుగా అసెంబ్లీలో అడుగుపెట్టే మగాడు... మొనగాడు సుందరరామయ్యేనని ఘంటాపథంగా నొక్కివక్కాణించాడు.

"నిజానికి.. ఈసారీ పోటీచేద్దామనుకున్నా మారిన సమీకరణలనేపధ్యంలో ఈ నియోజకవర్గాన్ని మీ సామాజికవర్గానికే కేటాయించారు. అర్హుడైన అభ్యర్థికోసం నా అనుచరులదగ్గర్నుంచి దుర్భిణి పెట్టి అందర్నీ గాలించాను. ప్రతివారి బయోడేటా తెప్పించి కంప్యూటరీకరించి బలాలు, బలహీనతలు అంచనావేసాను. ఆ కంప్యూటర్ పరీక్షలో మీరు నెగ్గారు మాస్టారూ! అందుకే, మిమ్మల్ని నా రాజకీయవారసుడిగా... అర్హుడైన అభ్యర్థిగా ప్రకటించాలని ఉవ్విల్లూరుతున్నాను. దయచేసి మీరు కాదనకండి" అంటూ చేతులూ కాళ్ళూ పట్టుకుని బతిమాలాడు ఫణిభూషణరావు. ఆలోచించుకోవడానికి రెండ్రోజుల వ్యవధి కావాలని అడిగిన సుందరరామయ్య... ఆ రెండ్రోజుల తర్వాత పోటీచేసేందుకు సుముఖతని వ్యక్తపరిచాడు.

ఓ సామాన్య బీద ఉపాధ్యాయుడి రాజకీయ అరంగ్రేటం క్షణాల మీద అలా చకచకా జరిగిపోయింది.

" రేపటితరాన్ని చక్కగా తీర్చిదిద్దగల గురుతరబాధ్యతని ఇన్నాళ్ళూ తన భుజస్కంధాలపై మోసిన సుందరరామయ్య... ఇకపై ఈ నియోజకవర్గ ప్రతినిధిగా మనందరి బాగోగుల్ని అంకితభావంతో చూస్తాడని నేను ఇంకోసారి నొక్కివక్కాణిస్తున్నాను. కాబట్టి... ప్రజలారా! ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోండి. మన సుందరరామయ్యగారికి మీ అమూల్యమైన ఓటేసి గెలిపించి... అసెంబ్లీకి పంపించండి..." మైకు ముందు గట్టిగా ఉపన్యసిస్తున్నాడు ఫణిభూషణరావు. తరతరాల తర 'గని' నిధులు సంపాదించే ఘక్తు వ్యాపార రాజకీయనేతలమధ్యలో... బతకలేని ఈ పేద బడిపంతులు నీతినిజాయితీల్తో తన ఉనికిని నిరూపించుకుంటాడా? లేక, తానూ ఆ తానులోని ముక్కేనంటూ రూటు మర్చేస్తాడా? ఏదేమైనా కాలమే జవాబు చెప్పాలని ప్రజలు తర్జనభర్జన పడుతుండగానే ఎన్నికలు పూర్తయ్యాయి. కౌంటింగ్ మొదలైంది. ఒక్కో బాలెట్ బాక్స్ తెరచి లెక్కిస్తుంటే... సుందరరామయ్య ప్రత్యర్థుల గుండెల్లో గునపాలు దిగుతున్నాయి. పక్కలో బాంబులు పేలుతున్నాయి. వానాకాలంలో వరదఉద్ధృతిలా క్షణక్షణానికి పెరుగుతూ పోటెత్తుతున్న ఓట్ల ప్రవాహంలో ఫణిభూషణరావు తడిసిముద్దవుతున్నాడు. పట్టరాని ఆనందంతో ఒక్కచోట నిలవకుండా గెంతులు వేస్తూ హోరెత్తేలా కేకలు పెడుతున్నాడు. ముందు హాల్లో కూర్చున్న సుందరరామయ్య దగ్గరికి వచ్చి మరోసారి ధుర్యోధనుడి ఉక్కుకౌగిలిని గుర్తుకు తెస్తూ అతడ్ని గట్టిగా వాటేసుకున్నాడు.

"పంతులుగారూ! హరహరబ్రహ్మాదులు ఎదురొచ్చినా మీ గెలుపుని ఎవ్వరూ ఆపలేరు... సాయంత్రం కౌంటింగ్ కంప్లీట్ అయ్యేసరికి మీరే విజయం సాధిస్తారు. కాదు... కాదు! మిమ్మల్ని గెలిపించడం ద్వారా నేను గెలుస్తాను. ఔను... నేనే గెలుస్తాను. కొన్ని సమీకరణల కారణంగా ఈ సీటు నాకు దక్కకపోయినా... నేను నిలబెట్టినవాడినే గెలిపించడం ద్వారా చేజారిపోతోందనుకున్న నా ఆధిపత్యాన్ని మళ్లీ నిలబెట్టుకున్నాను. ఈసారి టెక్నికల్ గా ఎమ్మెల్యేని కాకున్నా... అజమాయిషీ అంతా నాదే. నెలాఖర్లో అప్పుల్తో గడిపే ఓ సాదాసీదా టీచర్ గా బతుకుబండిని అతిబరువుగా నడుపుకుంటున్న మిమ్మల్ని పిలిచి ఎమ్మెల్యేగా... నా రాజకీయవారసుడిగా చేసినందుకు మీరు మీ ఋణం తీర్చుకుంటారని నాకు తెలుసు. నే గీసిన గీటు దాటలేరని.. నా మాట మీకు శిరోధార్యమవుతుందని వేరే చెప్పక్కర్లేదు. ఔను... ఎప్పటికీ ఈ నియోజకవర్గం నా పంజా నుంచి తప్పించుకోలేదు. కింగ్ ని నేనే... కింగ్ మేకర్ నీ నేనే" బాగా తాగిఉన్నాడేమో ఫణిభూషణరావు మాటలు ముద్దముద్దగా వస్తున్నాయి. అతడికి బాగా దగ్గరైన ఓ అనుచరుడు - "అన్నా... ఇక, చాలే! బాగా ఎక్కువైంది. ఇక్కడ నువ్వన్నదే శాసనం. నీమాటకెవరు ఎదురు చెప్తారే. అది వేదం

కదా పంతులుగారూ" అంటూ ఫణిభూషణరావుని సముదాయిస్తున్నాడు. ఫణిభూషణరావు ప్రవర్తనకి సుందరరామయ్య ఏమాత్రం ఆశ్చర్యపోలేదు. కారణం... దశాబ్దాలుగా ఆయన గురించి అన్నీ తెలుసు. గంజాయి వ్యాపారం చేసి సంపాదించిన సొమ్మును రాజకీయాల్లో పెట్టుబడిగా పెట్టి అంచెలంచెలుగా ఎదిగిన వ్యక్తి ఆయన. 'పంతులుగారూ! పాలిటిక్స్ లోకి వచ్చి ప్రక్షాళన చేయరూ" అని తొలిసారి పిలిచి అభ్యర్థించినపుడు సుందరరామయ్య మొదట కలవరపడినా... తర్వాత్తర్వాత నిభాయించుకున్నాడు. నిర్ణయం ప్రకటించడానికి తీసుకున్న రెండురోజుల వ్యవధిలో తనకు తెలిసిన పదిమందిని కలిసి మంతనాలు జరిపాడు."ఆ ఎమ్మెల్యే దుర్మార్గుడు. వాడితో పెట్టుకోకు. ఈతిబాధలున్నా కడుపులో చల్ల కదలకుండా కాలం గడిచే ఉపాధ్యాయవృత్తిలో ఉన్నావ్. రూటు మారిస్తే చేటే " అన్నవాళ్ళూ ఉన్నారు. అడ్డగించినవాళ్ళున్నారు.

"ఎమ్మెల్యే కబంధహస్తాల్లోంచి ఈ నియోజకవర్గం చేజారే అవకాశం ఇంతకాలానికి వచ్చింది. అదీ నీ చేతికందివచ్చిన సువర్ణావకాశం. వినియోగించుకుని చరిత్ర సృష్టించు" అంటూ వెన్నుతట్టి ప్రోత్సహించి ధైర్యం చెప్పినవాళ్ళూ ఉన్నారు. ఏం చేయాలన్నా ఎవరో ఒకరు తొలి అడుగువేయాల్సిందే. ఆ అడుగు వేసే అదృష్టం తనకు చిక్కింది. 'రాక్షసంగా జనాలకి కీడు చేసే యంత్రాంగం' రాజకీయం. ప్రకృతివనరులు, సర్వ సంపదల్నీ మింగేసే నేతలకు ఎక్కడో అక్కడ ఎవరో ఒకరు ఫుల్ స్టాప్ పెట్టాల్సిందే... అందివచ్చిన అవకాశాన్ని వినియోగించుకుంటూ ఆ ఒక్కడ్నీ నేనవుతా"ఎన్నికల్లో పోటీచేస్తాననే నిర్ణయం చెప్పడానికి ముందు సుందరరామయ్య మనసులోనే ప్రతిన పూనాడు. డబ్బు, పరపతి వినియోగిస్తూ ఫణిభూషణరావు వెనకనుండి రాజకీయాన్ని నడిపిస్తున్నా... సామాన్యులెంతోమంది సుందరరామయ్యలో తమని తాము చూసుకున్నారు. సాదాసీదా వ్యక్తికి అందని ద్రాక్షలా అగుపించే రాజకీయ రంగంలోకి బక్కపలచని ఉపాధ్యాయుడొకడు చొచ్చుకురావడం ఇటు విద్యార్థుల్నీ... ముఖ్యంగా యువతని ఎంతగానో ఆకట్టుకుంది. దాంతో... ఓ నిశబ్ద విప్లవం సుందరరామయ్య గెలుపునకు సరికొత్త ద్వారాలు తెరచింది.

కౌంటింగ్ ముగిసాక... సుందరరామయ్య విజయం సాధించడాన్న వార్త నేల నాలుగు చెరగులకు ఆఘమేఘాలమీద వ్యాపించింది.

ఆ తర్వాతే అసలు టార్చర్ మొదలైంది.


"నిజానికి మీకు రాజకీయ జన్మనిచ్చింది నేను. లేకుంటే... అదే ప్రయిమరీ పాటశాలలో చాలీచాలని వేతనాల్తో ఇబ్బందిపడే పంతులుగానే జీవితాన్ని వెళ్లదీసేవాళ్ళు. నా బదులు మిమ్మల్ని అసెంబ్లీకి మెట్లెక్కించి సమాజంలో తిరుగులేని హోదా కల్పించాను. అందుకు ప్రతిగా మీరు నే గీచిన గీటు దాటకూడదు. ఎమ్మెల్యేగా ప్రతినెలా వేలల్లో ముడుపులు, లక్షల్లో కమీషన్లు కోట్లలో అవినీతి సొమ్ము ఎలా సంపాదించుకోవాలో వెనుకనుంచి మిమ్మల్ని నడిపిస్తాను. ఆ ముడుపుల సొమ్ము ఎయిటీ, ట్వంటీగా పంచుకుందాం" వీలుచిక్కినప్పుడల్లా ఈ విషయాన్ని సుందరరామయ్య చెవులకు ఎక్కేలా విడమర్చి చెప్తున్నాడు ఫణిభూషణరావు.

అంతేకాదు - "ఎడారిలో కూడా ఇసుక అమ్మేయగల మార్కెటింగ్ నిపుణులు ఇవాళ్టి ప్రజాప్రతినిధులు. ఏదో సేవ చేస్తున్నామనే హడావుడితో ప్రెస్ లో కనిపించడం ఒక ఎత్తు... నియోజకవర్గంలో ఉన్న అన్ని వనరుల్ని ఎడాపెడా దోచేయడం మరోఎత్తు. అయిదేళ్ళ పదవీకాలం అనుకున్నా... ప్రతిపక్షం ఎపుడెలా విరుచుకుపడుతుందో... చాపకింద నీరులా మధ్యంతరం ఎప్పుడొస్తుందో... ఏ అవినీతి ఆరోపణల్తో ఏ ఎమ్మెల్యే ఎపుడు కుర్చీనుంచి దిగిపోతాడో... ఎవరికీ తెలీదు. అందుకే... దీపమున్నప్పుడే ఇల్లు సర్దుకోవాలి" కురుక్షేత్ర సంగ్రామసమయంలో అర్జునుడికి శ్రీకృష్ణుడు గీతబోధ చేస్తున్నంత శ్రద్ధగా ఫణిభూషణరావు క్లాస్ పీకుతున్నాడు. ఎన్నో సంవత్సరాలుగా పిల్లలకి పాటాలు చెప్పిన సుందరరామయ్య ఇపుడీ క్షణంలో క్రమశిక్షణగల ఓ పిల్లాడిలా మారిపోయి ఫణిభూషణరావు మాటల్ని శ్రద్ధగా విన్నాడు.

ఓరోజు - ఫణిభూషణరావుతో సహా కొంతమంది వ్యక్తులు సుందరరామయ్యతో డిస్కస్ చేస్తూ వెయ్యిరూపాయల నోట్ల కట్టల్ని ఆఫర్ చేస్తుండగా... హటాత్తుగా ఎసిబి అధికారులు గదిలోకి దూసుకొచ్చారు. అంతా అవాక్కయి చూస్తుండగా... టేబుల్ పై ఉన్న ఆ నోట్ల కట్టల్ని సీల్ చేసి... టోల్ గేట్ కి సంబంధించిన కాంట్రాక్ట్ వ్యవహారంపై ఎమ్మెల్యేకి ముడుపులు ఇవ్వచూపినందుకు ఫణిభూషణరావుతో సహా నలుగురిని అరెస్ట్ చేస్తున్నామంటూ ఆ అధికారులు మీడియా ముందు ప్రకటించారు.

"మరి, ముడుపులు తీసుకున్నందుకు సుందరరామయ్యగారిని కూడా అరెస్ట్ చేస్తున్నారా?" ఓ పత్రికా ప్రతినిధి ప్రశ్న అది.

"నిజానికి... ఈ నాటక సూత్రధారి ఆయనే. ఫణిభూషణరావు నిత్యం చేస్తున్న వత్తిళ్లతో సహా... ముడుపులు, కమీషన్ల అవినీతి వ్యవహారాల్ని పూసగుచ్చినట్టు చెప్పారు. అంతే కాదు... ఓరోజు ఈ మాజీ ఎమ్మెల్యే చేసిన గీతబోధకి సంబంధించిన ఆడియో టేప్ కూడా సుందరరామయ్యగారు మాకు అందించారు. ఇపుడు మరిన్ని సాక్షాలతో రెడ్ హ్యాండెడ్ గా ఈ అవినీతి సామ్రాట్ లను అదుపులోకి తీసుకున్నాం" చెప్పాడు ఎసిబి ఉన్నతాధికారి. చివర్లో సుందరరామయ్య మీడియాతో మాట్లాడుతూ - " ఈ ఎమ్మెల్యే నిప్పుతో తలగోక్కున్నాడు. తానే గెలిపించానంటూ... తన చెప్పుచేతల్లోనే ఉండాలంటూ తన అవినీతిలో నన్నూ చెడపాలని ప్రయత్నించాడు. పోటీ చేసే ముందు ఈ పరిస్థితిని, ఇలాంటి వత్తిళ్ళని ఊహించాను. 'టిట్ ఫర్ టాట్'... కుక్కకాటుకి చెప్పుదెబ్బ తప్పదనుకున్నా. ఇపుడు జరిగిందదే. అవినీతి డబ్బుకి నాలాటి టీచర్ అమ్ముడుపోతాడనుకోవడం... ఫణిభూషణరావు తెలివితక్కువతనం. ఆ తెలివితక్కువతనానికి జైలు ఊచలు లెక్కపెడుతూ అతడు మూల్యం చెల్లించుకోకతప్పదు" అన్నాడు.




అల్లం ఆదిశేషు పెద్ద పేరున్న నిర్మాత. ప్రొడక్షన్ బాయ్ గా, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ గా ప్రొడ్యూసర్ గా అంచెలంచెలుగా ఎదిగాడు. పెద్ద పెద్ద హీరోలతో సిన్మాలు చేసాడు.

అల్లం ఆదిశేషు బీయం డబ్ల్యూ కారులో జుబ్లీ చెక్ పోస్టు దాటుకుని వెళుతున్నాడు. కొద్ది దూరం వెళ్ళేసరికి వెనక ట్రాఫిక్ పోలీసులు ఆదిశేషు కారుని ఫాలో అవుతున్నట్లు అనిపించి కారు ఆపాడు. పోలీసులు ఆదిశేషుని చుట్టు ముట్టి "స్సార్! మీ కారులో ఏదో వింత జంతువు వున్నట్లు స్థానికులు గుర్తించారు. ఒకసారి మీ కారులో చెక్ చెయ్యాలి" వినమ్రంగా చెప్పాడు ట్రాఫిక్ ఎస్సై.

" కారులో మా అబ్బాయి తప్ప ఎవ్వరూ లేరు. ఎవరిని చూసి ఎవరో అని పొరపడినట్లున్నారు" చెప్పాడు ఆదిశేషు జేబులో నుండి త్రిబుల్ ఫైవ్ సిగరెట్ తీసి, కారు లోపల తల పెట్టి వెతుకుతున్న ట్రాఫిక్ ఎస్సై కెవ్వుమని అరిచాడు. "ఇదే సార్... ఆ జంతువు" వేలు పెట్టి చూపించాడు. గుప్పుమని సిగరెట్ పొగ వదులుతున్న అల్లం ఆదిశేషు కంగారుగా " ఏయ్! ఏమనుకుంటున్నారు. వాడు మా అబ్బాయి.." అన్నాడు. "సారీ! సార్" చెప్పాడు ట్రాఫిక్ ఎస్సై.సౌత్ ఆఫ్రికా నుండి పారిపోయి వచ్చిన చింపాంజీకి సూటు

బూటు వేస్తే ఎలా వుంటుందో అలాంటి ఆకారం ఒకటి కారు దిగింది "నాన్నా" అంటూ. "ఏమీ లేదు! నాన్న నిన్నొక సారి చూడాలని ఎస్సై గారు అంటే చూపిస్తున్నా... నువ్వు ఎక్కు నాన్న..." అంటూ ఆదిశేషు ఎస్సై వంక చూసాడు, ఇక కదలమన్నట్లు. ఎస్సై వెళ్ళిపోయాడు. ఆదిశేషు కూడా బయల్దేరాడు.

డాన్స్ మాస్టర్ నీలం "ఒన్ టూ, ఒన్ టూ, ఒన్ టూ" అంటూ అరుస్తుంది. ఆమె అరిచినప్పుడల్లా హీరో అవినాష్ బాబు శరీరాన్ని క్రిందకి పైకి, పైకి క్రిందకు పూనకం వచ్చిన వాడల్లా కదిలిస్తున్నాడు.

దర్శకుడు చంద్రమౌళి 'మానిటర్' లో హీరో మూవ్ మెంట్స్ చూస్తున్నాడు. వరుసగా నాలుగు బాక్సాఫీస్ హిట్లు ఇచ్చి ఊపుమీదున్నాడు చంద్రమౌళి.

అల్లం ఆదిశేషు కారు చంద్రమౌళి వున్న సెట్లోకి వచ్చింది. ఆదిశేషు కారుని చూసిన చంద్రమౌళి అసిస్టెంట్ ని పిలిచి నెక్స్ట్ షాట్ కి రెడీ చెయ్యమని చెప్పి తన రూమ్ లోకి వెళ్ళిపోయాడు. ఆదిశేషు అవినాష్ బాబుని విష్ చేసి చంద్రమౌళి వున్న రూమ్ లో కెళ్ళాడు. " మా అబ్బాయితో సిన్మా తీయాలనుకుంటున్నాను. మీరే దర్శకులు" చెప్పాడు ఆదిశేషు.

చంద్రమౌళి కంగారుగా ఆదిశేషుని చూసి నా నెక్స్ట్ పిక్చర్ ఒక పెద్ద హీరోతో వుంది. అయినా క్రొత్త వాళ్ళతో ప్రయోగాలు చెయ్యలేను" కూల్ గా చెప్పాడు చంద్రమౌళి. ఆదిశేషు ఒకలా నవ్వి జేబులో నుండి చెక్ బుక్ తీసి మీ రేటు ఐదు కోట్లు, కానీ నేను ఫ్యాన్సీ రేటు ఇస్తా, పది కోట్లు తీస్కోండి. అడ్వాన్సు క్రింద ఈ ఒక కోటి వుంచండి" అంటూ చెక్ మీద సైన్ చేసి ఇచ్చాడు. చంద్రమౌళి ఇష్టం లేనట్టు మొహం పెట్టి, బలవంతాన తీసుకుంటున్నట్లు చెక్ లోపల పెట్టుకున్నాడు.

చంద్రమౌళి షూటింగ్ చేస్తున్న సెట్లో కలకలం వినిపించి కంగారుగా చంద్రమౌళి రూమ్ నుండి బయటకు వచ్చాడు. అసిస్టెంట్ డైరెక్టర్ ఒకరు ఆయాసంతో రొప్పుతూ "స్సార్! జూ నుండి జంతువు ఒకటి తప్పించుకుని మన సెట్లోకి వచ్చింది. దానిని చూసి మనవాళ్ళు తలా ఒక దిక్కుకు పారిపోయారు" చెప్పాడు.

" రేయ్... ఆగండి... అది జంతువు కాదురా, మా అబ్బాయి. రేపో మాపో వాడిని హీరోగా లాంచ్ చెయ్యబోతున్నాను" కోపంతో చెప్పాడు ఆదిశేషు.

చంద్రమౌళి నిర్ఘాంతపోయి " అంటే నేను డైరక్షన్ చెయ్యాల్సిన హీరో ఇతనేనా?" అడిగాడు.

" అవును. చెప్పాపెట్టకుండా ఉగాండా నుంచి పారిపోయిన చింపాంజీలా వున్న వీడిని డైరక్టు ఎలా చెయ్యాలా? అని ఆలోచిస్తున్నారా? అందుకేగా మీ రెమ్యునరేషన్ రెండింతలు ఇచ్చింది" చెప్పాడు ఆదిశేషు.

చంద్రమౌళి మౌనంగా వున్నాడు. " చింపాంజీలా వున్న వీడిని స్పాంజీలా మార్చి ఒక నెల లో మీకు కనపడతా మంచి కథతో రడీగా వుండండి." అంటూ ఆదిశేషు చంద్రమౌళి కి షేక్ హ్యాండిచ్చి, కొడుకుతో సహా కారు ఎక్కాడు.

వీరేశం అదేదో పార్టీలో కార్యకర్త స్థాయి నుండి, కార్పొరేటర్ గా, జడ్పీ ఛైర్మన్ గా యం. ఎల్. ఏ గా, మంత్రిగా ఎదిగాడు. అల్లం ఆదిశేషుకి మంచి మిత్రుడు. ' ఆదిశేషు తీసే సిన్మాలకు మంత్రిగారు బినామీ అని కొంతమంది చెవులు కొరుక్కుంటారు కూడా.

" మొత్తానికి నీ కొడుకుని హీరోగా లాంచ్ చేస్తున్నావన్న మాట" గొంతులోకి వెచ్చగా ఫారీన్ విస్కీ దిగుతుంటే మాటలు ముద్ద ముద్దగా వస్తున్నాయి వీరేశానికి.

" అవును. మరి నీ కొడుకు రాజకీయ ఆరంగ్రేటం ఎప్పుడు" అడిగాడు ఆదిశేషు నాటుకోడి లెగ్ పీసు తింటూ... కొడుకు గూర్చి గుర్తు చెయ్యగానే అసహనంగా తల విదిలించాడు వీరేశం.

" ఏం చెప్పమంటావు. వాడు నా పేరు చెప్పుకుని లాండ్ కబ్జాలు చేస్తున్నాడు. మొన్నే ఏదో కంపెనీ పెట్టుకుంటానంటే రూల్స్ కి వ్యతిరేకంగా ఒక జీవోని తయారుచేసి సంతకం పెట్టాను. ప్రతిపక్షాలన్నీ అసెంబ్లీలో నామీద దాడి చేసాయి. చెయ్యకపోతే మా వాడు దాడి చేస్తాడు. వీడు ఏదో ఒకరోజు నా కొంప ముంచేస్తాడని భయంగా వుందోయ్" వీరేశం బావురు మన్నాడు.

మనం ఏం చేసినా వారసుల కోసమే కదా! రేపు ఎలక్షన్లో మీ వాడిని ఎం. పీ గా నిలబెట్టు. వాడే నిదానంగా మారతాడు. మర్చిపోకు రేపు ఉదయం పది గంటలకి మా వాడి సినిమా ప్రారంభం. నువ్వు క్లాప్ కొట్టాలి" అంటూ పైకి లేచి తూలి పడబోయి నిలదొక్కుకున్నాడు ఆదిశేషు. " అలాగే వస్తా! నువ్వు జాగ్రత్తగా ఇంటికెళ్ళు" చెప్పాడు వీరేశం.

అన్నపూర్ణ స్టూడియోలో అతిరథ మహారథుల సమక్షంలో అత్యంత గ్రాండ్ గా ఆదిశేషు కొడుకు సినిమా ప్రారంభం అయ్యింది.

ఆల్ ఇండియాలో బెస్ట్ టెక్నీషియన్స్ ని ఈ సినిమాలో పెట్టుకున్నాడు ఆదిశేషు. హీరోయిన్ ని మాత్రం ఇంకా సెలక్టు

చెయ్యలేదు.

ఆదిశేషు ఏదో పేరు చెప్పాడు. " పాల మిగడ లాంటి ఆ అమ్మాయి ప్రక్కన చెరకు గడ      లాంటి మీ వాడు నప్పడేమో" అన్నాడు చంద్రమౌళి. కాని ఆదిశేషు వినలేదు. కోటి రూపాయల ఇచ్చి తను అనుకున్న హీరోయిన్ ని పెట్టుకున్నాడు. సిన్మా అంతా యూరప్ లో తీసారు.

ఆరునెలల్లో సిన్మా కంప్లీట్ అయ్యింది. దాదాపు నలభై కోట్లు పైన ఖర్చుపెట్టేసాడు. ఆడియో ఫంక్షను భారీ ఎత్తున చేసాడు. ఎక్కడెక్కడి జనాల్ని రప్పించాడు. సిన్మా రిలీజు డేటు దగ్గరి కొచ్చింది. కాని సినిమాని కొనడానికి ఒక్కరూ ముందుకు రాకపోవడంతో తనే స్వంతంగా రిలీజ్ చేస్కున్నాడు ఆదిశేషు. సినిమా భారీ ఫ్లాప్. అప్పుల క్రింద ఆదిశేషు ఇంటిని, స్థలాలను తీసేసుకున్నారు అప్పుల వాళ్ళు.

ఎలక్షన్లు వచ్చాయి. వీరేశం ఓడిపోయాడు. అధికారంలో వున్నప్పుడు చేసిన జీవోలన్నీ మెడకు చుట్టుకున్నాయి. సి. బి. ఐ వాళ్ళు విచారణకని తీసికెళ్ళి అరెస్టు చేసారు.

వీరేశం చంచల్ గూడ జైల్లో వున్నాడు. పుత్రప్రేమ వాళ్ళని ఈ పరిస్థితికి తెచ్చింది. అబిడ్స్ లో ' అల్లం మురబ్బా' అమ్ముకుంటున్నాడు ఆదిశేషు. బియం డబ్ల్యూ కారులో తిరిగిన ఆదిశేషు ఇప్పుడు బియ్యానికి డబ్బుల్లేవు అంటూ చేయి చాస్తున్నాడు. ఆదిశేషు కొడుకు మాత్రం తనో హీరో అనుకుని అన్ని స్టూడియో గేట్లు ముందు తచ్చాడుతున్నాడు అవకాశాల కోసం.

వడదెబ్బ తగిలినోడు కోలుకుంటాడేమో గాని, కొడుకు దెబ్బ ( సన్ స్ట్రోక్ ) తగిలినోడు కోలుకోలేడు.




ఉదయాన్నే అస్పష్టమైన నిద్రలో నా చేతులు హిమ కోసం వెతికాయి. వెచ్చని హిమ శరీరం కాకుండా మెత్తని దిండు తగిలింది.ఒక్కసారిగా హిమను రాత్రే బెంగుళూరు ట్రయిన్ఎక్కించింది గుర్తొచ్చింది. తన రీసర్చ్ లో భాగంగా కొన్నిహోటళ్ళు ఎన్నుకుని వాటిపై సర్వే కోసం వెళ్ళింది. హిమ లేకపోవడం చాలా వెలితిగా అనిపించింది. కానీ హిమకు నేనున్నప్పుడు నేను, పుస్తకం ముందున్నప్పుడు పుస్తకం సర్వస్వం . తను చదువుకుంటున్నప్పుడు ఎంత ముద్దుగా అనిపించినా వెళ్లి అలా ఆమె బుగ్గను తాకడానికి కూడా నాకు భయం వేస్తుంది ...ఆమె ఏకాగ్రతను భంగం కలిగించిన క్షణం లో ఆమె చూపుల్లోని వాడి, వేడి నన్ను తాకుతాయి. నాకు నవ్వొచ్చింది ...ఎంత అమాయకంగా ..స్పష్టంగా..సున్నితంగా వుండే హిమ.. అమ్మో... కోపం లో జ్వాలే! వడ్డెర చండి దాస్ హిమజ్వాల చదివి వాళ్ళ నాన్న హిమ అని పేరు పెట్టారట , జ్వాలని వదిలేసారు కానీ..నాకు మాత్రం నాణానికి మరో వైపు వున్న జ్వాల చాలా సార్లు కనపడింది. మండి, మసి అయిపోకుండా నన్ను నేను కాపాడుకుంటూ, ఆమె చదువు తపస్సుకు భంగం వాటిల్లకుండా ఆమె కటాక్ష వీక్షణం కోసం ఎదురు చూస్తున్నాను.

ఎదురుగా మా పెళ్లి ఫోటో వుంది . దాన్ని చేతుల్లోకి తీసుకున్నా. సిగ్గు, బిడియం కలబోసిన నమ్రతతో అమ్మో.. ఎంత వొద్దికగా, ఎంత సంప్రదాయకంగా వుంది! చెవులకు పెద్దజూకాలు , వంకీ, వడ్డాణం, మెరిసి పోతున్న డైమండ్ నగలతో , చేతినిండా రంగు రంగుల గాజులతో , చేతులకు గోరింట, కళ్ళకి కాటుక, నుదుట పెద్దబొట్టు! హు ...ఇప్పుడో... జీన్స్, టి షర్ట్, షార్ట్స్, స్కర్ట్స్ .

"జీన్స్ వద్దు చీరకట్టుకో, నువ్వు చీరలో బాగుంటావు!" అన్న నా మాటలకు ..

"చీర వేసుకోవడం రాదు కాబట్టే కష్టం ..దాన్ని కట్టుకోవాలి .. ఈ చిన్న శరీరాన్ని కప్పడానికి అయిదు మీటర్ల చీర ఇంకా దానికి చాలా ఆక్సిలరీస్.. అబ్బో చాలా కష్టం ప్రభూ ..కొంతకాలం గడిపేద్దాం ఇలా,మళ్ళీ తీరిగ్గా నా పిహెచ్ డి అయ్యాక చూద్దాం లే" అంది .

చీరే కట్టుకోకపోతే ఇంక మల్లెలు, జాజులు లేవు, గాజుల గలగలలు లేవు ..కనీసం మెడలో ఒక చిన్న చైను అయినా వేసుకోమని వాళ్ళ అమ్మగారు ,మా అమ్మగారు చెబితే వాళ్ళుండగా వేసుకుని వాళ్ళు వెళ్ళగానే తీసి పడేస్తుంది. చివరకి బొట్టు పెట్టించడానికి కూడా నాకు చాతకాలా..! ఇంకేదయినా చెప్పబోతే, "అందంగా లేనా, అసలేం బాలేనా !" అంటూ గోదావరి లో పాట మొదలెడుతుంది. తను ఏది వేసుకున్నా అందంగా వుంటుంది అది వేరే సంగతి కానీ ...హిమను ఇలా చూసి నా ఊహల్లోని భారతీయ స్త్రీ నమూనా మెల్లిగా చెదిరి పోతోంది. ఇంకెంతకాలం లే తను థీసిస్ సబ్మిట్ చేసాక కొంత కాలం జాబ్ కి వెళ్లనని నా బిజినెస్ కూడా నేను ప్రక్కన పెట్టితే శృంగార లోకంలో విహరిద్దామనే హిమ వాగ్దానం తలచుకుని ఊరట పొందా ! అడ్డం చెప్పని ఫోటో పై తమకంగా ముద్దు పెట్టుకున్నా. రాత్రి హిమ గోముగా మిస్ యూ డార్లింగ్ అంటూ పెనవేసుకున్నది గుర్తొచ్చి మనసు గాలిలో తేలిపోయింది. మౌనంగా ..మహా ఏకాగ్రతతో చదివే ఆ కళ్ళు ఎంత అల్లరిగా నవ్వుతాయి నన్ను దగ్గరగా తీసుకున్నప్పుడు ! ఎప్పుడూ లాప్ టాప్ కీ పాడ్ పై ఆడే ఆ వేళ్ళు నా సమక్షం లోకి రాగానే ఎంత చురుగ్గా నా జుట్టుతో ఆడతాయి ..! పెదాలు బిగించి ఎలా నన్ను కవ్విస్తుంది ! ఫోటోని వున్న చోటే పెట్టేసి ..తల విదిలించి షూస్ వేసుకుని వాకింగ్ కి బయలు దేరా !

మూడు రవుండ్లు చేసి చమటతో తడిసి, బాస్కెట్ బాల్ కోర్టు దగ్గర కూర్చున్నా. నైట్ షిఫ్ట్ సెక్యూరిటీలో వుండే శేఖర్ అటు తిరిగి ఫోన్లో మాట్లాడుతున్నాడు, నన్ను చూడలేదు . నా చిన్నతనం నుండి నేనెరిగిన, పేద వాడైన శేఖర్ని, కమిటీ వాళ్ళతో మాట్లాడి నేనే ఇక్కడ వుద్యోగంలో పెట్టా! రాత్రి ఏడుకొస్తే ఉదయం ఏడుకు రిలీవర్ వచ్చాక వెళతాడు. నాకేదయినా పని వుంటే చేసిపెట్టి వెళుతుంటాడు. శేఖర్ కు ఈ మధ్యే పెళ్లయింది .పెళ్ళికి వెళ్లి వచ్చాం నేను హిమ. వాళ్ళ పెళ్లి పద్ధతులు, సంప్రదాయాలు తెగ నచ్చాయి హిమకు.పేదవాళ్ళ పెళ్ళికి వెళ్లామని వాళ్ళు పొందిన సంతోషం మేము మరువలేనిది ..వాళ్ళ ఆతిధ్యం కూడా మరపు రానిది.ఆ వంటకాల పేర్లు కనుక్కుని చాలా ప్రియంగా భోంచేశాం. ధనవంతుల పెళ్ళిళ్ళలో ఆహ్వానితులెక్కడో అతిధులు ఎక్కడో! ఎన్నో రకాలవంటకాల్లో ఏది తినాలో అర్థం కాదు, ఏదీ రుచిగా వుండదు ..పెళ్లి భోజనంలో బఫె లో మనమే వడ్డించు కుని తినడం ఎందుకో బాగా అనిపించదు . అరిటాకులో, బంతిలో కూర్చుని, వడ్డించేది మన వాళ్ళే అయితే ఆ భోజనం ఎంత బావుంటుంది ! శేఖర్ కదిలి నన్ను చూసి వంగి "నమస్తే సార్!" అన్నాడు.

"ఎలా వున్నావు శేఖర్... ఈ మధ్య వాకింగ్ కి రాలేదులే ..నువ్వు కనపడలేదు ... ఎలా వుంది మీ క్రొత్త కాపురం? ఏంటి మీ ఆవిడతోనా... ఫోన్లో ..?"

శేఖర్ సిగ్గు పడ్డాడు ..అవునన్నట్లు తలవూపాడు.

"ఏమంటోంది నీ కొత్త పెళ్లి కూతురు ?"

నవ్వాడు ఇబ్బందిగా ..తర్వాత ఏదో చెప్పాలని ప్రయత్నించాడు ..కానీ మానుకున్నాడు.

నేనుకదల బోతుంటే "సర్ " అన్నాడు ... ఏంటి అన్నట్లు చూశా!

"సర్ ...రాత్రి డ్యూటి అయి ఇంటికి వెళ్ళే టప్పటికి తెల్లారుతుంది, ..అందరూ పనుల్లో వుంటారు మా ఇల్లు చిన్నది, కనీసం నా భార్యతో మాట్లాడడానికి కూడా కష్టంగా వుంది ..కొన్ని రోజులు నాకు పగలు డ్యూటి, కొన్నిరోజులు రాత్రి డ్యూటి వేయమని అడుగుతారా ...సారీ సర్ నా భార్య చాలా బాధపడుతోంది అందుకే ..." ఆపాడు ఆలోచనలలో పడ్డ నన్నుచూసి.

"ఆలోచిస్తాలే.. ప్రయత్నం చేద్దాం .. కనుక్కుని ఫోన్ చేస్తాలే" అన్నా.

హిమ ఫోన్ చేసింది “హాయ్ డార్లింగ్ ! ఏం చేస్తున్నావ్? ఎంతకు చేరావు... ప్రయాణం ఎలాఉండింది ?" అడిగా.

"ఇట్ వాస్ గుడ్, నో ప్రాబ్లం , వాక్ కి వెళ్ళావా ?"

"ఆ... శేఖర్ తో మాట్లాడుతున్నా ..నైట్ డ్యూటి వలన ఇబ్బంది పడుతున్నాడు ... పాపం వుమ్మడి కుటుంబంలో పగలు ఏకాంతం ఎలా దొరుకుతుంది ? మాట్లాడడానికి కూడా కుదరదేమో, అందుకని పగలు షిఫ్ట్ వేయించమని అడిగాడు, చూస్తానని చెప్పాను, కానీ వుద్యోగం అడిగాం, మళ్ళీ ఈ ఫేవర్ అడగాలంటే డెలికేట్ గా వుంది."

"సరే, థింక్ అబవుట్ ఇట్ .. హావ్ టు గో.... ఉండనా !"

"అప్పుడేనా ...!కాసేపు మాట్లాడు .."

"సారీ డాళింగ్ కాసేపయ్యాక చేస్తాలే ఆన్ ది వే టు హోటల్, ఓకే నా... !"

"ఓకే" నీరసంగా అన్నా.

ఇంటికొచ్చి నా ముంబై ప్రయాణం కు బట్టలు సర్దుకున్నా, స్నానం చేసి ఎయిర్ పోర్ట్ కి వెళ్ళాల్సిన సమయం చెక్ చేసుకున్నా ..

లోకంలో ఎన్నో సమస్యలు, కలిసివున్నా హిమ పూర్తి సమయం నాకివ్వలేదని నా బాధ, అసలు భార్యతో మాట్లాడేందుకు కూడా అవకాశం లేని జీవితం శేఖర్ ది .ఎందుకో శేఖర్ సమస్య కు పరిష్కారం నేనే ఇవ్వగలనేమో. అతనికి ఆనందాన్ని ఇవ్వడంలో నాకూ ఆనందం వుందనిపిస్తుంది. సుఖం వేరే, ఆనందం వేరే ..ఆనందం యొక్క వ్రేళ్ళు ఎక్కడినుండి మొదల వుతాయి? నా మెదడు చురుగ్గా పని చేసింది. శేఖర్ కు పగలు డ్యూటీ మార్చుకై అడుగు దామని సెక్రటరి నంబర్ బ్రవుస్ చేశా , అంతలోనే ఏదో ఆలోచన మెరిసింది .మంచి ఆలోచన చేసినందుకు నాపై నాకే ఇష్టం అయింది...మళ్ళీ అమ్మో ..! అందాల రాక్షషి కి చెప్పకుండానా! వెంటనే హిమకు ఫోన్ చేశా! నా ఆలోచన చెప్పాను .

"దట్స్ గ్రేట్, అలాగే చెయ్యి" అంది .

శేఖర్ కి ఫోన్ చేశా...అప్పటికే ఇంటికి వెళ్లి పోయాడు ...విషయం చెప్పా! నా ఫ్లైట్ టైం లోపల శేఖర్ తన భార్యను తీసుకొచ్చాడు. హిమ పది రోజులు రాదు, నేను పది రోజులు దాకా ముంబై లో ఉంటా ...ఈ పదిరోజులు నా ఇల్లు శేఖర్ కి ఇస్తే,

వాళ్ళిద్దరూ ఎంతో సంతోషంగా దగ్గరితనాన్ని అనుభవిస్తారు, ఇది వాళ్ళ దాంపత్య జీవితానికి ..ట్రయినింగ్ పీరియడ్ లా వుంటుంది. నా కున్న మూడు బెడ్ రూముల్లో గెస్ట్ రూం ని వాడుకోమని చెప్పా ..వంటకు కావాల్సిన వన్నీ వున్నాయి ఇంక ఏవైనా అవసరమైతే కావలసినవి కొనుక్కోవడానికి కొంత డబ్బు ఇచ్చాను. "సంతోషంగా వుండండి .. " సెలవు తీసుకుంటూ అన్నా. శేఖర్, అతని నవవధువు కళ్ళలో మెరుపుతో పాటు ఆనందం, కృతజ్ఞత నాకు కనిపించాయి. ఆకాశంలోకి ఎగిసిన విమానం తో పాటు నా మనసుకూడా నీలిమబ్బులపై సంతోషంగా తేలియాడింది. ఇచ్చుటలో వున్న హాయి ఎంత గొప్పదో .... అనుభవించా !




అప్పల్నాయుడు భోజనప్రియుడు. అతను ఆనందపురం మండలంలో విద్యా శాఖాధికారిగా పనిచేస్తున్నాడు. భోజనప్రియుడు.

అందువల్ల రోజూ విందుభోజనాలు చేయడానికి అవకాశాలు కలిగించు కుంటుంటాడు. అతని భార్య తాయారమ్మ ఉదయాన్నే లేచి వంటచేసి కేరేజి కట్టి భర్తకు అందించాలని ఎంతో ఉబలాటపడేది. అప్పల్నాయుడు కేరేజిని కట్టే అవకాశాన్ని భార్యకు ఎప్పుడూ ఇవ్వలేదు. ఆమె ఏమైనా అంటే " రోజూ రాత్రి భోజనం నువ్వు వండినదే తింటున్నాను. మళ్ళీ మధ్యాహ్నం కూడానా" అంటుంటాడు. అటువంటప్పుడు తాయారమ్మ ఏమీ మాట్లాడదు. " రాత్రిపూట మీరు తింటున్న కూరలు మధ్యాహ్నం మేము తినగా మిగిలినవే లెండి" అందామని అనుకుంటుంది. కాని భయంతో ఆ మాటల్ని నోట్లోనే ఉంచేసుకుంటుంది.

అప్పల్నాయుడు ఆషామాషీ వ్యక్తి కాదు. పాఠశాలల్లో బడిపిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వం అందిస్తోంది. అతనికి మాత్రం రోజూ ఎవరో ఒకరు భోజనాన్ని అందించవలసిందే. పాతికేళ్ళ సర్వీసులో ఉపాధ్యాయుల లోటు పాట్లు ఔపోసన పట్టిన వ్యక్తి. రోజూ ఉదయం పదిగంటల నుంచి భోజనానికి వెతుకులాట మొదలు పెడతాడు. ఏ స్కూలుకు వెళ్ళాలా ఎవరికి ఇండెంటు ఇవ్వాలా అని ఆలోచిస్తుంటాడు. ఒకోసారి ముందుగానే ఇండెంటు ఇచ్చి మధ్యాహ్న భోజనానికి ఆయా స్కూళ్ళకు వెళుతుంటాడు. అతనికంటే ముందుగా అతని దగ్గర ఆఫీసులో పనిచేసే వ్యక్తి వెళ్లి భోజనానికి సంబంధించిన మెనూ తెలియజేస్తుంటాడు. అప్పల్నాయుడు బడికి వచ్చాడంటే భోజనం పెట్టవలసిందేనని ఆ మండలంలో ఉపాధ్యాయులు ఫిక్సు అయిపోయారు. ఈ విషయం చాలా సాధారణమైనదిగా అందరూ భావిస్తుంటారు.

కొత్తగా బదిలీపై వచ్చిన ఉపాధ్యాయుడు ఎంఈఓ సార్ తన పాటశాలకు వచ్చారని ఒకసారి చాలా హడావుడి పడిపోయాడు. పిల్లల కోసం బడిలో తయారుచేసిన మధ్యాహ్న భోజనాన్ని పళ్ళెంలో పెట్టి నిండుగా సాంబారు పోసి తన కేరేజిలో తెచ్చుకున్న ఆవకాయ ముక్కని పక్కన పెట్టి పళ్ళెం అందించాడు. అప్పల్నాయుడు "ఏమిటిది" అంటూ కళ్ళతోనే ప్రశ్నించాడు.

"ఏదో... తమరి ఆకలి తీర్చాలని..." అంటూ గొణిగాడు.

అప్పల్నాయుడు అంతెత్తు లేచాడు.

"మర్యాద తెలీదా? స్కూలు ఇన్ స్పెక్టర్ని అనుకున్నావా? మున్సిపాల్టీ గుమస్తాననుకున్నావా? రేషను బియ్యంతో అన్నం... పిల్లల కంచంలో వడ్డింపూ... తమాషాగా ఉందా" అంటూ రెచ్చిపోయాడు.

పాఠశాలలో అన్ని రికార్డులూ సక్రమంగా ఉన్నా బాగోలేవని అడ్డంగా రాసేశాడు. అడిగినవాటికి పిల్లలు జవాబులు చెప్పినా... "బడి పిల్లలంతా దద్దమ్మలు... వేస్టు ఫెలోస్..." అంటూ విజిట్ బుక్కులో రిమార్కులు పచ్చఇంకుతో రాసి విసవిసా వెళ్లిపోయాడు.

అప్పల్నాయుడి వైఖరికి ఆ ఉపాధ్యాయుడికి ఏడుపు ఒక్కటే తక్కువైంది. ఉగ్రుడైపోయిన ఎంఈఓ ని ప్రసన్నం చేసుకోవడానికి మంచి భోజనం పెట్టించే అవకాశం మళ్ళీ రావాలని దేవుడ్ని మొక్కుకున్నాడు.

జరిగిన అవమానాన్ని అప్పల్నాయుడు ఆరోజు రాత్రి తన భార్య తాయారమ్మతో చెప్పుకుని ఎంతో బాధపడిపోయాడు. తన సర్వీసులో ఎప్పుడూ ఇలా జరగలేదని తెగ ఇదైపోయాడు.

"రేపట్నించి కేరేజిని కట్టేసేదా!"

"కేరేజి భోజనం కోసమా ఇదంతా చెబుతున్నాను... నోర్మూయ్..." భార్యను గసురుకున్నాడు. అప్పల్నాయుడి లో ఉక్రోషం లావాలా ఎగజిమ్మింది. "బడి సెలవుల్లోనూ... ఆదివారాల్లోనూ మధ్యాహ్నం ఇంటిదగ్గరే తింటున్నాను కదా" తాయారమ్మ బాధ పడిందేమోనని అప్పల్నాయుడు అనునయించాడు.

శివప్రసాద్ ఆ మండలంలో సీనియరు ఉపాధ్యాయుడు. అతని సర్వీసులో ఎప్పుడూ కేరేజి పట్టుకుని బడికి వెళ్ళలేదు. రోజూ పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజన పథకంలో భోజనాన్ని చేస్తుంటాడు. వంటవారు కూడా అతని కోసం రోజూ ఏదో ఒక కూరని సిద్ధం చేస్తుంటారు.

----# # # # # -----

శివప్రసాద్ మండలాఫీసుకి ఎప్పుడు వచ్చినా... " ఏరోజు మీ స్కూలుకి రావాలి" అని మండల విద్యాశాఖాధికారి అప్పల్నాయుడు అడిగేవాడు.

"ఎప్పుడైనా పర్వాలేదు.. మీరు మా అధికారి కదా!" అనేవాడు శివప్రసాద్.

"అయ్యగారు ఎప్పుడొచ్చినా మీరే భోజనాలు ఏర్పాటు చేయాలి" అటెండరు చెప్పాడు.

శివప్రసాద్ కి ఎంఈఓ అప్పల్నాయుడి సంగతి బాగా తెలుసు. 'తను కేరేజి తీసుకుని వెళ్ళడు. అతనికోసం స్పెషలుగా కేరేజి తీసుకుని వెళ్ళాలి కాబోలు...' శివప్రసాద్ లో ఆలోచనలు... అప్పల్నాయుడు శివప్రసాద్ వైపు ఆశగా చూశాడు. శివప్రసాద్ ఒక వెర్రి నవ్వు నవ్వాడు.

ఆ తర్వాత నెమ్మదిగా... సార్! తమరు మా స్కూలుకి తప్పకుండా రావాలి. ఆరోజు ఎప్పుడనేది నేనే చెబుతాను..." శివప్రసాద్ చెప్పాడు.

----# # # # # -----

ఆ రోజు రానే వచ్చింది.

అప్పల్నాయుడు అటెండర్ తో కలిసి శివప్రసాద్ స్కూలుకి బయలుదేరాడు. పిల్లల్ని ప్రశ్నలు అడగడం... పాటశాల రికార్డులు పరిశీలించడం చకచకా జరిగిపోయాయి. గుమగుమ లాడుతున్న మసాల వాసన ముక్కు పుటాలను తాకింది. అప్పల్నాయుడు ఆశగా తలతిప్పాడు. ఎవరో కుర్రవాడు పెద్ద స్టీలుకేరేజిని పక్క గదిలో పెట్టాడు. మరో పావుగంట తర్వాత ఇద్దరు గ్రామస్తులు చేత్తో గిన్నెలు, విస్తరాకులు ఇతర సామాన్లు తీసుకుని వచ్చి పక్కగదిలో సర్దారు. శివప్రసాద్ భోజన ఏర్పాట్లకు అప్పల్నాయుడి నోట్లో జల ఊరింది. ఏర్పాట్లు ఘనంగా చేస్తున్నాడని... సీనియరు ఉపాధ్యాయుడైనందున మర్యాద బాగా తెలిసిన వాడని అనుకున్నాడు. బడిగంట కొట్టారు.

భోజనాల కోసం పిల్లలు పరుగులు తీశారు, శివప్రసాద్ ఇద్దరు పిల్లల్ని పక్కగదిలోకి పంపించి భోజనం ఏర్పాట్లు చూడమని పురమాయించాడు. తాను కూడా వెళ్లి టేబుల్ పై అన్నీ సర్ది ఎంఈఓ ని పిలిచాడు. విందు భోజనం మొదలైంది. నలుగురు మనుషులకు సరిపడా కోడిమాంసం స్టీలు బక్కెట్టులో నిండుగా ఉంది. ఇతర పదార్థాలు కూడా సర్ది ఉంచారు. శివప్రసాద్ కోరికోరి వడ్డించాడు.

"మాష్టారూ! మీరు తినలేదు" అప్పల్నాయుడు మర్యాద కోసం అడిగాడు.

"ఈరోజు ఉపవాసం... ఏమీ తినను..."

"మా కోసం ఇన్ని ఏర్పాట్లు చేశారా!"

"పర్వాలేదు సార్! ఏదో నాతృప్తి..."

సంతృప్తిగా భోజనాలు ముగిసాయి. అప్పల్నాయుడు ఆఫీసుకి బయలుదేరాడు. శివప్రసాద్ ఉత్సాహంగా వీడ్కోలు పలికాడు. ఊరిచివర మట్టిరోడ్డు దాటుతుండగా ఒక వ్యక్తి ఉరుకులు పరుగులతో వచ్చి అప్పల్నాయుడి స్కూటర్ని అడ్డగించాడు. ఆ వ్యక్తి గోచి కట్టుకుని ఉన్నాడు

కల్లుగీసే సామాగ్రి అతని చేతిలో ఉంది. స్కూటరుని ఆపి ఆశ్చర్యపోతూ... "ఏం!" అంటూ అప్పల్నాయుడు ప్రశ్నించాడు.

"దండాలు బాబూ! మీలాంటి పెద్దోళ్లు మా ఊరు వచ్చారు. భోజనాలు చేశారు. మా జీవుడు శాంతిస్తాడు..." అన్నాడు.

" జీవుడు ఎవరు... సంతోషం ఏమిటి!" అప్పల్నాయుడు ఆశ్చర్యంగా అడిగాడు.

" మా అయ్య తాటిచెట్టు మీంచి జారిపడి సచ్చిపోయాడు. ఈ రోజు దినవారం... భోజనాలు పెట్టాం... మీలాంటి పెద్దోళ్లు వస్తారని మా మేష్టారు గారు మాంసం కూర పంపించమన్నారు.

ఆఫీసరుబాబులు మా లాంటి పేదోళ్ల సావు భోజనాలు తినడం మా అదృష్టం... గాల్లో కలిసిపోయిన మా అయ్య ఆత్మ శాంతిస్తుంది"

... గీత కార్మికుని మాటలు వింటుంటే అప్పల్నాయుడికి కడుపులో దేవేసినట్లయింది. బళ్ళున వాంతి చేసుకోవాలన్నట్లు... కిందపడి దొర్లాలనిపించినట్లు అయింది. కడుపులో కదలికలు మొదలయ్యాయి. మనసులో రకరకాల ఫీలింగులు కలిగాయి.

----# # # # # -----

"రేపట్నించి మధ్యాహ్నం పూట భోజనానికి కేరేజి సర్దు... ఆఫీసుకి తీసుకుని వెళతాను..." అప్పల్నాయుడు ఆరోజు రాత్రి భార్యతో చెప్పాడు.

ఎందుకో... ఏమిటో తెలియకపోయినా... "అలాగే" అంది తాయారమ్మ.

ఈగ సినిమా విడుదలై విజయం సాధించిన తరువాత, ఇక ఆగదలుచుకోలేదు చంద్రమౌళి. తను కూడా ఇలాంటి వెరైటీ సినిమా తీసి జనం నోళ్ళలో తన పేరే నానాలని తెగ ఆలోచించాడు. ఈగ సినిమా తెగ చూసాడు కూడా. ఈ రోజుల్లో సినిమా తీయటం కష్టంతో కూడుకున్న దే కాదు. చేతులు కూడా కాలుతాయి. అయినా సినిమాలు తీయకుండా ఎవరు ఉండట్లేదు. తీస్తునే ఉన్నారు. చూసేవి చూస్తూనే ఉన్నారు. చూడనివి చూడట్లేదు. కాని పరిశ్రమలో మాత్రం సినిమా నిర్మాణాలు జరుగుతునే ఉన్నాయి. చంద్రమౌళి కి ఎలాగైనా డిఫరెంట్ చిత్రాన్ని తీసి పడేయ్యాలని ఉవ్విళ్ళూరుతున్నాడు. సినిమా ఇండస్ట్రీ దున్నేయాలని ఉబలాటపడుతున్నాడు. ఇవన్నీ బాగానే ఉన్నాయి. కాని ముందు మంచి సబ్జెక్టు కుదరాలి. అలాంటి సినిమా తీయడానికి వెనకాముందు చూడకుండా ఖర్చుపెట్టే నిర్మాత దొరకాలి. ముందు సబ్జెక్టు ఆలోచించి తరువాత నిర్మాతలను పట్టుకుందామని తెగ ఆలోచిస్తూ కూర్చున్నాడు. సిగరేట్ల మీద సిగరేట్లు తాగుతూ గదినంతా పొగతో నింపేశాడు. కాని ఒక్క మంచి ఐడియా కూడా తట్ట లేదు.

ఇంతలో రూమ్ లోకి కుక్క వచ్చి గిన్నెలో ఉన్న అన్నం కాస్త తినేసింది. గిన్నెను కింద పడేసింది. ఆ చప్పుడుకి ఈ లోకంలోకి వచ్చాడు చంద్రమౌళి. ఎదురుగా కనిపించిన కుక్కను చూసే సరికి విపరీతంగా కోపం వచ్చింది. " ఏయ్ ... నీయమ్మా.." అంటూ దాన్ని బయటకి తరిమి కొట్టాడు. అలా కొట్టి వచ్చి మళ్ళీ కూర్చోబోతున్న చంద్రమౌళికి మెదడులో ఫ్లాష్ .. ఫ్లాష్ లాగా ఒక ఐడియా వచ్చింది. అంతే ఒక్కసారిగా అతని ఆవేశం తన్నుకు వచ్చింది. కలం కాగితం తీసుకుని రాయటం మొదలు పెట్టాడు. రాస్తూనే ఉన్నాడు. అలా అలా కథ

అయిపోయే దాకా రాస్తునే ఉన్నాడు. హమ్మయ్య అని దీర్ఘంగా నిట్టూర్చి ఆనందంగా త్వరత్వరగా తయారై నిర్మాతను వెదకడానికి బయలుదేరాడు. అప్పటికే కొంతమంది నిర్మాతలను కలిసి ఉన్నాడు.

"ఏమయ్యా! రొటీన్ కథలను తీసుకుని రాకు! మంచి వెరైటీ సబ్జెక్టు ఉంటే కలువు చూద్దాం! ఇంగ్లీషు సినిమా నుండి కాపీ కొట్టినా సరే , తెలుగు సినిమా నుండి కాపీ కొట్టినా సరే. మనం సినిమా తీస్తే హిట్టే అవ్వాలి. అర్ధం అయ్యిందా" అని చెప్పిన నిర్మాతలను గుర్తుపెట్టుకుని తన చేతిలో కాగితాల బంచ్ ను చక్కగా ఫైల్ చేసుకుని బయటికి అడుగుపెట్టాడు.

చంద్రమౌళికి చాలా ఆనందంగా ఉంది. తనకు తట్టిన సబ్జెక్టు ఇంతవరకు ఎవరికి తట్టి ఉండకపోవచ్చు. తను సినిమా తీసి ఇండస్ట్రీని షేక్ చేసి పడేయాలి. తనకు ఎంత పేరు, డబ్బు, కీర్తి, చుట్టూ జనం అభిమానులు, తనతో సినిమా తీయ్యమని లైన్లు కట్టే నిర్మాతలు .. తలుచుకుంటూ ఉహల్లో తేలిపోతున్నాడు. మనసంతా హ్యాపీగా నిండిపోయింది.

సరిగ్గా అప్పుడే ఆటో ముందునుంచి పోతుంది. ఆపి ఎక్కుదామనుకున్న చంద్రమౌళి పాపం, జేబులు తడిమాడు కాని ఒక్క రూపాయి బిళ్ళ మాత్రమే తగిలింది. తీసి శివాజిలో రజినికాంత్ లా ఒక్కసారి రూపాయి బిళ్ళను చూసి స్టైల్ గా ఎగిరేసి జేబు పట్టాడు. సరిగ్గా జేబులోనే పడింది. కాని జేబుకు చిల్లు ఉండడం వల్ల మళ్ళీ కిందికి జారిపోయింది. సర్రున జారుకుంటూ తన బయటికి తరిమికొట్టిన కుక్క ముందు గింగిరాలు తిరుగుతూ పడిపోయింది. కుక్క చంద్రమౌళి, రూపాయి బిళ్ళని చూస్తు నిలబడింది. కాని ఈ సారి మాత్రం చంద్రమౌళికి కోపం రాలేదు. కుక్క మీద ప్రేమ పొంగుకు వచ్చింది. దాని వైపు ప్రేమగా చూసి "నువ్వే ఉంచుకో ఫో " అనుకుని ముందుకు సినిమా ఇండస్ట్రీస్ వైపు కదిలాడు. ఏంటో ఈ మానవుడు తనను ఈసారి ఏమి అనకుండా వెళ్ళిపోయినందుకు చంద్రమౌళి వెళ్ళిన వైపే చూస్తోంది.

చంద్రమౌళికి అద్భుతమైన కథ ఐడియా వచ్చింది. దీనివల్లే అని దానికి తెలియదు. అది చంద్రమౌళికి తెలుసు.

----# # # # # -----

"నమస్తే సార్"

"ఆ.. చంద్రమౌళి! రావయ్య రా ! ఏంటి సంగతులు. " అడిగాడు నిర్మాత నక్కేశ్వరరావు.

"మంచి సబ్జెక్టు పట్టుకు వచ్చాను. మీరు వింటానంటే చెబుతాను " అన్నాడు వినయంగా

"అబ్బా! ఇప్పుడా! ఇంతకుముందే ఒకడు వచ్చి తల వాచేటట్టు కథ చెప్పి వెళ్ళాడు. మళ్లీ ఇప్పుడంటే... " అంటూ ఆగాడు నక్కేశ్వరరావు వినడం ఇష్టం లేనట్టుగా

"అది కాదు సార్. ఇది ఇంతకు ముందు ఎవరు టచ్ చేయని సబ్జెక్ట్, మంచి... "

"ఏమయ్యా చంద్రమౌళి. నేనేమన్నా ప్రెస్ మీట్ లో కూర్చున్న విలేఖరి అనుకుంటున్నావా ?" అన్నాడు.

"అదేంటి సార్"

"లేకపోతే ఏమిటయ్యా ! ప్రెస్ మీట్ లో ఇలాగె కదా మాట్లాడేది. ఇంతవరకు సబ్జెక్టు ఎవరు టచ్ చెయనిది. చాలా బాగా తీసాం. తప్పకుండ హిట్ అవుతుంది . నిర్మాత చేతికి ఎముక లేకుండా ఖర్చు పెట్టారు. నటీనటులు చాలా బాగా నటించారు. ఇదొక సినిమా తీస్తున్న అనుభూతి కలగలేదు. ఏదో పిక్నిక్ వచ్చినట్టుగా సాగిపోయింది. సంగీతం అదిరిపోయేట్టు వుంది. పాటలు కనీ వినీ ఎరగని రీతిలో హిట్ అయ్యాయి. ఇంతవరకు ఇలాంటి సినిమా సినిమా చరిత్ర లోనే రాలేదు. ఇది అందరికీ నచ్చుతుంది. దీన్ని దర్శకులు చాలా బాగా తీర్చి దిద్దారు. టెక్నీషియన్స్ అందరూ సమిష్టిగా కష్టపడ్డాం. ఫోటోగ్రఫీ కూడా కొత్త టెక్నాలజీ వాడాము. ఇంతవరకు ఎవరూ వాడని కెమెరా వాడాము. ఇవేగా సొల్లు చెప్పిందే చెప్పి చెప్పి మనము ఎంత రొటీన్ గా సినిమా తీస్తున్నమో ప్రెస్ మీట్ లే చెబుతాయి. నాకు తెలిసినంతవరకు ఇప్పుడున్న దర్శకులు, రచయితలూ నేడు తీస్తున్న సినిమాలు కొత్తగా తీయలనుకుంటున్నారే తప్ప కొత్తగా రాయలనుకోవటం లేదు . ఏదో ఇంగ్లీష్ సినిమా చూడడం, కాపీ కొట్టడం, తీసెయ్యటం. ఇదే కదా ఇప్పుడు ఇండస్ట్రీలో ఉన్న ట్రెండ్. ఎవడు ముందు చూస్తే వాడిదే సినిమా అయిపోతుంది. ఎందుకయ్యా మా లాంటి నిర్మాతలను నాశనం చేస్తారు. ఒక్కడన్నా ఒరిజినల్ గా ఆలోచించి ఇది నాకథే అని గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పే రచయిత గానీ దర్శకుడు గానీ ఉన్నారా? ఎంత సేపు వాడు ఏం తీసాడు, మనం ఏమి తీయ్యాలి ....అని కాపీ కొట్టడం లేకపోతే ఏదో భాషలోని సినిమాను డబ్బింగ్ చెయ్యటం. అంతే కదా అటువంటిది నాకు కొత్త సబ్జెక్టు అంటూ చెవిలో పువ్వు పెడుతున్నావా?" అంటూ సుదీర్ఘమైన ఉపన్యాసం ఇచ్చాడు.

పాపం చంద్రమౌళి డంగైపోయాడు. ఏం మాట్లాడాలో అర్ధం కాలేదు. మౌనంగా నిలబడ్డాడు. ఏం మాట్లాడితే ఏమంటాడో అని. ఆతను చెప్పింది కూడా నిజమే ఈరోజుల్లో సినిమాను తీస్తున్న దర్శక నిర్మాతలు అలాగే చేస్తున్నారు. కానీ నిర్మాతలు మాత్రం ఏం చేస్తున్నారు. సినిమా లో ఒక్క సీన్ చెప్పగానే తీసేద్దామని చెప్పేస్తున్నారు. కథ మొత్తం వినడంలేదు. ఇక తనలాంటి రచయితలకు దిక్కు మొక్కు లేనే లేదు. ఎక్కే గడప దిగే గడపతోనే జీవితాలు సగం గడిచిపోతున్నాయి. అవసరం అయితే ఘోస్ట్ రైటర్ గ చేస్తావ అని అడుగుతున్నారు. ఇన్ని రోజులు కష్టపడి తిరిగి చివరకు ఘోస్ట్ రైటర్ గా చెయ్యాలా అనే అహం అడ్డువస్తోంది. కానీ తన వయసుకి ఇప్పటికీ ఇంటి నుండి డబ్బు తెప్పించుకోవాలంటే సిగ్గుగా వుంది. కానీ తప్పడం లేదు. ఒక్కోసారి నిజంగానే ఘోస్ట్ రైటర్ గా మారిపోతే డబ్బులు వస్తాయని ఆశపడుతున్నాడు. కానీ తాను సినిమా పరిశ్రమను మలుపు తిప్పే దర్శకుడిగా పేరు తెచ్చుకునే దమ్ము, సత్తా తనకే ఉన్నాయని నమ్ముతున్నాడు. ఎలాంటి కష్టాలు ఎదురైనా సరే అన్నిటిని తట్టుకుని ఒక్కసారి తెరమీదకి వస్తే మనం ఏమిటో తెలిసిపోతుంది అనుకున్నాడు

అలా మౌనంగా నిలబడి ఆలోచిస్తున్న చంద్రమౌళిని చూసి ఏమనుకున్నాడో ఏమో నక్కేశ్వరరావు.

"ఇంతకి టైటిల్ ఏంటి " అన్నాడు.

"మనిషి" చెప్పాడు.

"వ్వాట్" అన్నాడు.

"అవును మనిషి అన్నదే మన టైటిల్" చెప్పాడు.

ఎందుకో నక్కేశ్వరరావు కాస్త ఇంప్రెస్ అయ్యినట్టుగా కనిపించాడు. "మనిషి టైటిల్ బాగానే ఉంది. కధ మూడు ముక్కల్లో చెప్పు" అన్నాడు.

చంద్రమౌళి అదే చాలు అనుకున్నాడు. అవకాశం వచ్చినప్పుడే మన పనితనం చూపించాలి అనుకుని, గొంతు సవరించుకుని చెప్పడం మొదలు పెట్టాడు.

"అదోక పెద్ద కోటీశ్వరుడు ఇల్లు. అందులో కోటీశ్వరుడితో పాటు, ఒక్కగానొక్క కూతురు, భార్య ఉంటారు. వీళ్ళతోపాటు 'మనిషి' అనే పేరుగల కుక్క కూడా ఉంటుంది. అది ఎంత విశ్వాసంగా ఉంటుందంటే తన యజమాని అన్న, కూతురన్న విపరీతమైన అభిమానం ఉంటుంది. అంతే కాదు, కుక్క యజమాని కూతురును ప్రేమిస్తుంది. ఆమె చుట్టూ తిరగడం, ఆమెతోనే ఉండడం, ఆమె పక్కనే పడుకోవడం జరుగుతుంటుంది. ఇంతలో విలన్ కోటీశ్వరుడు కూతురును చేసుకుంటే ఆస్తి అంతా తనకే దక్కుతుందని ఆలోచించి తన ప్రతాపమంతా చూపించి కూతురును లొంగదీసుకోవాలనుకుంటాడు. కాని వీటన్నిటికి కుక్క ప్రతిసారి అడ్డువచ్చి విలన్ ప్రయత్నాలన్నీ విఫలం చేస్తుంది. దాంతో విలన్ కోపం వచ్చి కుక్కను పథకం ప్రకారం చంపేస్తాడు. దాంతో కోటీశ్వరుడు కూతురు బెంగతో మంచం పడుతుంది. ఇదంతా ఫ్లాష్ బ్లాక్ చెబుతాం.

ప్రెజెంట్ లో ఆ కుక్కే మనిషిగా పుడుతుంది. మళ్ళీ ఆ ఇంట్లోనే చేరి కూతురికి రక్షణగా ఉంటుంటాడు. విలన్ ప్రయత్నాలన్నీ తెలుసుకుంటూ ఎదుర్కొంటాడు. చివరికి విలన్ ను కుక్కల గ్యాంగ్ తోటి చంపిస్తాడు. అప్పుడు కూతురు ఇతన్ని గత జన్మలో తమ దగ్గర ఉన్న కుక్క అని గుర్తిస్తుంది. తరువాత ప్రేమిస్తుంది. పెళ్ళి కూడా చేసుకుంటుంది. అంతే శుభం." అన్నాడు చంద్రమౌళి.


వీలైనంత తొందరగా, వీలైనంత వివరంగా కథను చెప్పడం ముగించాడు. పాపం నిజంగానే నక్కేశ్వరరావు బాగా ఇంప్రెస్ అయ్యాడు.

"చంద్రమౌళి ఇదేదో ఈగ సినిమాలాగుందే "     అంటేను...

"సార్ ! అది     ఈగ ఇది కుక్క. చాల తేడా వుంది. కుక్క మనిషికి అత్యంత విశ్వాసమైన జంతువు. కాని ఈగ అలా కాదు. మనిషికి వ్యాదులు అంటించే     నీచగుణం కలది. కాని కుక్క అలా కాదు సార్. దీనికే ఎక్కువ మార్కులు పడతాయి. ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. ఈగను చుసిన వాళ్ళు కుక్కను చూడరా సార్ ! ఫస్ట్ హాఫ్ అంతా గ్రాఫిక్ డిజైన్ చేసి కుక్కను హైలైట్ చేస్తాము. కుక్క సెంటిమెంట్ చాలా బాగా వర్క్ అవుట్ అవుతుంది. జనంకి కూడా కుక్క మీద సానిభూతి వుంటుంది కుక్కను ప్రేమించని వాడు ఎవడు ప్రపంచంలో ఎవడు ఉండడు సార్."

"బావుందయ్యా ఇదేదో మనకు పనికివచ్చేట్టుగా     వుంది. ఇందులో ఇంకాస్త సెంటిమెంట్ సీన్లు చొప్పించి, ఫైట్లు హైలైట్ చేస్తే సినిమా ఎక్కడికో వెళ్తుంది. మనం తప్పకుండా ఈ ప్రాజెక్ట్ చేద్దాం" అన్నాడు నక్కేశ్వరరావు.

చంద్రమౌళి ఆనందానికి పట్టపగ్గాల్లేవు. అప్పుడే సినిమా ఇండస్ట్రీ అంతా తన ముందు క్యూ కట్టినట్లు కలలు కంటున్నాడు.




ఈగ సినిమా విడుదలై విజయం సాధించిన తరువాత, ఇక ఆగదలుచుకోలేదు చంద్రమౌళి. తను కూడా ఇలాంటి వెరైటీ సినిమా తీసి జనం నోళ్ళలో తన పేరే నానాలని తెగ ఆలోచించాడు. ఈగ సినిమా తెగ చూసాడు కూడా. ఈ రోజుల్లో సినిమా తీయటం కష్టంలో కూడుకున్నదే కాదు. చేతులు కూడా కాలుతాయి. అయినా సినిమాలు తీయకుండా ఎవరు ఉండట్లేదు. తీస్తునే ఉన్నారు. చూసేవి చూస్తూనే ఉన్నారు. చూడనివి చూడట్లేదు. కాని పరిశ్రమలో మాత్రం సినిమా నిర్మాణాలు జరుగుతునే ఉన్నాయి. చంద్రమౌళి కి ఎలాగైనా డిఫరెంట్ చిత్రాన్ని తీసి పడేయ్యాలని ఉవ్విళ్ళూరుతున్నాడు. సినిమా ఇండస్ట్రీ దున్నేయాలని ఉబలాటపడుతున్నాడు. ఇవన్నీ బాగానే ఉన్నాయి. కాని ముందు మంచి సబ్జెక్టు కుదరాలి. అలాంటి సినిమా తీయడానికి వెనకాముందు చూడకుండా ఖర్చుపెట్టే నిర్మాత దొరకాలి. ముందు సబ్జెక్టు ఆలోచించి తరువాత నిర్మాతలను పట్టుకుందామని తెగ ఆలోచిస్తూ కూర్చున్నాడు. సిగరేట్ల మీద సిగరేట్లు తాగుతూ గదినంతా పొగతో నింపేశాడు. కాని ఒక్క మంచి ఐడియా కూడా తట్ట లేదు.

ఇంతలో రూమ్ లోకి కుక్క వచ్చి గిన్నెలో ఉన్న అన్నం కాస్త తినేసింది. గిన్నెను కింద పడేసింది. ఆ చప్పుడుకి ఈ లోకంలోకి వచ్చాడు చంద్రమౌళి. ఎదురుగా కనిపించిన కుక్కను చూసే సరికి విపరీతంగా కోపం వచ్చింది. " ఏయ్ ... నీయమ్మా.." అంటూ దాన్ని బయటకి తరిమి కొట్టాడు. అలా కొట్టి వచ్చి మళ్ళీ కూర్చోబోతున్న చంద్రమౌళికి మెదడులో ఫ్లాష్ .. ఫ్లాష్ లాగా ఒక ఐడియా వచ్చింది. అంతే ఒక్కసారిగా అతని ఆవేశం తన్నుకు వచ్చింది. కలం కాగితం తీసుకుని రాయటం మొదలు పెట్టాడు. రాస్తూనే ఉన్నాడు. అలా అలా కథ

అయిపోయే దాకా రాస్తునే ఉన్నాడు. హమ్మయ్య అని దీర్ఘంగా నిట్టూర్చి ఆనందంగా త్వరత్వరగా తయారై నిర్మాతను వెదకడానికి బయలుదేరాడు. అప్పటికే కొంతమంది నిర్మాతలను కలిసి ఉన్నాడు.

"ఏమయ్యా! రొటీన్ కథలను తీసుకుని రాకు! మంచి వెరైటీ సబ్జెక్టు ఉంటే కలువు చూద్దాం! ఇంగ్లీషు సినిమా నుండి కాపీ కొట్టినా సరే , తెలుగు సినిమా నుండి కాపీ కొట్టినా సరే. మనం సినిమా తీస్తే హిట్టే అవ్వాలి. అర్థం అయ్యిందా" అని చెప్పిన నిర్మాతలను గుర్తుపెట్టుకుని తన చేతిలో కాగితాల బంచ్ ను చక్కగా ఫైల్ చేసుకుని బయటికి అడుగుపెట్టాడు.

చంద్రమౌళికి చాలా ఆనందంగా ఉంది. తనకు తట్టిన సబ్జెక్టు ఇంతవరకు ఎవరికి తట్టి ఉండకపోవచ్చు. తను సినిమా తీసి ఇండస్ట్రీని షేక్ చేసి పడేయాలి. తనకు ఎంత పేరు, డబ్బు, కీర్తి, చుట్టూ జనం అభిమానులు, తనతో సినిమా తియ్యమని లైన్లు కట్టే నిర్మాతలు .. తలుచుకుంటూ ఊహల్లో తేలిపోతున్నాడు. మనసంతా హ్యాపీగా నిండిపోయింది.

సరిగ్గా అప్పుడే ఆటో ముందునుంచి పోతుంది. ఆపి ఎక్కుదామనుకున్న చంద్రమౌళి పాపం, జేబులు తడిమాడు కాని ఒక్క రూపాయి బిళ్ళ మాత్రమే తగిలింది. తీసి శివాజీలో రజినీకాంత్ లా ఒక్కసారి రూపాయి బిళ్ళను చూసి స్టైల్ గా ఎగిరేసి జేబు పట్టాడు. సరిగ్గా జేబులోనే పడింది. కాని జేబుకు చిల్లు ఉండడం వల్ల మళ్ళీ కిందికి జారిపోయింది. సర్రున జారుకుంటూ తన బయటికి తరిమికొట్టిన కుక్క ముందు గింగిరాలు తిరుగుతూ పడిపోయింది. కుక్క చంద్రమౌళి, రూపాయి బిళ్ళని చూస్తు నిలబడింది. కాని ఈ సారి మాత్రం చంద్రమౌళికి కోపం రాలేదు. కుక్క మీద ప్రేమ పొంగుకు వచ్చింది. దాని వైపు ప్రేమగా చూసి "నువ్వే ఉంచుకో ఫో " అనుకుని ముందుకు సినిమా ఇండస్ట్రీస్ వైపు కదిలాడు. ఏంటో ఈ మానవుడు తనను ఈసారి ఏమి అనకుండా వెళ్ళిపోయినందుకు చంద్రమౌళి వెళ్ళిన వైపే చూస్తోంది.

చంద్రమౌళికి అద్భుతమైన కథ ఐడియా వచ్చింది. దీనివల్లె అని దానికి తెలియదు. అది చంద్రమౌళికి తెలుసు.

----# # # # # -----

"నమస్తే సార్"

"ఆ..   చంద్రమౌళి! రావయ్య రా ! ఏంటి సంగతులు. " అడిగాడు నిర్మాత నక్కేశ్వరరావు.

"మంచి సబ్జెక్టు పట్టుకు వచ్చాను. మీరు వింటానంటే చెబుతాను " అన్నాడు వినయంగా

"అబ్బా! ఇప్పుడా! ఇంతకుముందే ఒకడు వచ్చి తల వాచేటట్టు కథ చెప్పి వెళ్ళాడు. మళ్లీ   ఇప్పుడంటే... " అంటూ ఆగాడు నక్కేశ్వరరావు వినడం ఇష్టం లేనట్టుగా

"అది కాదు సార్. ఇది ఇంతకు ముందు ఎవరు టచ్ చేయని సబ్జెక్ట్, మంచి... "

"ఏమయ్యా   చంద్రమౌళి. నేనేమన్నా ప్రెస్ మీట్ లో కూర్చున్న విలేఖరి అనుకుంటున్నావా ?" అన్నాడు.

"అదేంటి సార్"

"లేకపోతే ఏమిటయ్యా !   ప్రెస్ మీట్ లో ఇలాగె కదా మాట్లాడేది. ఇంతవరకు సబ్జెక్టు ఎవరు టచ్ చెయనిది. చాలా బాగా తీసాం. తప్పకుండ హిట్ అవుతుంది .   నిర్మాత చేతికి ఎముక లేకుండా ఖర్చు పెట్టారు. నటీనటులు చాలా బాగా నటించారు. ఇదొక సినిమా తీస్తున్న అనుభూతి కలగలేదు. ఏదో పిక్నిక్ వచ్చినట్టుగా సాగిపోయింది. సంగీతం అదిరిపోయేట్టు వుంది. పాటలు కనీ వినీ ఎరగని రీతిలో హిట్ అయ్యాయి. ఇంతవరకు ఇలాంటి సినిమా సినిమా చరిత్ర లోనే రాలేదు. ఇది అందరికీ నచ్చుతుంది. దీన్ని దర్శకులు చాలా బాగా తీర్చి దిద్దారు.   టెక్నీషియన్స్ అందరూ సమిష్టిగా కష్టపడ్డాం. ఫోటోగ్రఫీ కూడా కొత్త టెక్నాలజీ వాడాము. ఇంతవరకు ఎవరూ వాడని కెమెరా వాడాము. ఇవేగా సొల్లు చెప్పిందే చెప్పి చెప్పి మనము ఎంత రొటీన్ గా సినిమా తీస్తున్నమో ప్రెస్ మీట్ లే చెబుతాయి. నాకు తెలిసినంతవరకు ఇప్పుడున్న దర్శకులు, రచయితలూ నేడు తీస్తున్న సినిమాలు కొత్తగా తియలనుకుంటున్నారే తప్ప కొత్తగా రాయలనుకోవటం లేదు . ఏదో ఇంగ్లీష్ సినిమా చూడడం, కాపీ కొట్టడం, తీసెయ్యటం. ఇదే కదా ఇప్పుడు ఇండస్ట్రీలో ఉన్న ట్రెండ్. ఎవడు ముందు చూస్తే వాడిదే సినిమా అయిపోతుంది. ఎందుకయ్యా మా లాంటి నిర్మాతలను నాశనం చేస్తారు. ఒక్కడన్నా ఒరిజినల్ గా ఆలోచించి ఇది నాకథే అని గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పే

రచయిత గానీ దర్శకుడు గానీ ఉన్నారా? ఎంత సేపు వాడు ఏం తీసాడు, మనం ఏమి తీయ్యాలి ....అని కాపీ కొట్టడం లేకపోతే ఏదో భాషలోని సినిమాను డబ్బింగ్ చెయ్యటం. అంతే కదా అటువంటిది నాకు కొత్త సబ్జెక్టు అంటూ చెవిలో పువ్వు పెడుతున్నావా?" అంటూ సుదీర్ఘమైన ఉపన్యాసం ఇచ్చాడు.

పాపం చంద్రమౌళి డంగైపోయాడు. ఏం మాట్లాడాలో అర్థం కాలేదు. మౌనంగా నిలబడ్డాడు. ఏం మాట్లాడితే ఏమంటాడో అని. ఆతను చెప్పింది కూడా నిజమే ఈరోజుల్లో సినిమాను తీస్తున్న దర్శక నిర్మాతలు అలాగే చేస్తున్నారు. కాని నిర్మాతలు మాత్రం ఏం చేస్తున్నారు. సినిమా లో ఒక్క సీన్ చెప్పగానే తీసేద్దామని చెప్పేస్తున్నారు. కథ మొత్తం వినడంలేదు. ఇక తనలాంటి రచయితలకు దిక్కు మొక్కు లేనే లేదు. ఎక్కే గడప దిగే గడపలోనే జీవితాలు సగం గడిచిపోతున్నాయి. అవసరం అయితే ఘోస్ట్ రైటర్ గ చేస్తావ అని అడుగుతున్నారు. ఇన్ని రోజులు కష్టపడి తిరిగి చివరకు ఘోస్ట్ రైటర్ గా చెయ్యలా అనే అహం అడ్డువస్తోంది. కాని తన వయసుకి ఇప్పటికీ ఇంటి నుండి డబ్బు తెప్పించుకోవాలంటే సిగ్గుగా వుంది. కాని తప్పడం లేదు. ఒక్కోసారి నిజంగానే ఘోస్ట్ రైటర్ గా మారిపోతే డబ్బులు వస్తాయని ఆశపడుతున్నాడు. కానీ తాను సినిమా పరిశ్రమను మలుపు తిప్పే దర్శకుడిగా పేరు తెచ్చుకునే దమ్ము, సత్తా తనకే ఉన్నాయని నమ్ముతున్నాడు. ఎలాంటి కష్టాలు ఎదురైనా సరే అన్నిటిని తట్టుకుని ఒక్కసారి తెరమీదకి వస్తే మనం ఏమిటో తెలిసిపోతుంది అనుకున్నాడు

అలా మౌనంగా నిలబడి ఆలోచిస్తున్న చంద్రమౌళిని చూసి ఏమనుకున్నాడో ఏమో నక్కేశ్వరరావు.

"ఇంతకి టైటిల్ ఏంటి " అన్నాడు.

"మనిషి" చెప్పాడు.

"వ్వాట్" అన్నాడు.

"అవును మనిషి అన్నదే మన టైటిల్" చెప్పాడు.

ఎందుకో నక్కేశ్వరరావు కాస్త ఇంప్రెస్ అయ్యినట్టుగా కనిపించాడు. "మనిషి టైటిల్ బాగానే ఉంది. కథ మూడు ముక్కల్లో చెప్పు" అన్నాడు.

చంద్రమౌళి అదే చాలు అనుకున్నాడు. అవకాశం వచ్చినప్పుడే మన పనితనం చూపించాలి అనుకుని, గొంతు సవరించుకుని చెప్పడం మొదలు పెట్టాడు.

"అదొక పెద్ద కోటీశ్వరుడు ఇల్లు. అందులో కోటీశ్వరుడితో పాటు, ఒక్కగానొక్క కూతురు, భార్య ఉంటారు. వీళ్ళతోపాటు 'మనిషి' అనే పేరుగల కుక్క కూడా ఉంటుంది. అది ఎంత విశ్వాసంగా ఉంటుందంటే తన యజమాని అన్న, కూతురన్న విపరీతమైన అభిమానం ఉంటుంది. అంతే కాదు, కుక్క యజమాని కూతురును ప్రేమిస్తుంది. ఆమె చుట్టూ తిరగడం, ఆమెతోనే ఉండడం, ఆమె పక్కనే పడుకోవడం జరుగుతుంటుంది. ఇంతలో విలన్ కోటీశ్వరుడు కూతురును చేసుకుంటే ఆస్తి అంతా తనకే దక్కుతుందని ఆలోచించి తన ప్రతాపమంతా చూపించి కూతురును లొంగదీసుకోవాలనుకుంటాడు. కాని వీటన్నిటికి కుక్క ప్రతిసారి అడ్డువచ్చి విలన్ ప్రయత్నాలన్నీ విఫలం చేస్తుంది. దాంతో విలన్ కోపం వచ్చి కుక్కను పథకం ప్రకారం చంపేస్తాడు. దాంతో కోటీశ్వరుడు కూతురు బెంగతో మంచం పడుతుంది. ఇదంతా ఫ్లాష్ బ్లాక్ చెబుతాం.

ప్రెజెంట్ లో ఆ కుక్కే మనిషిగా పుడుతుంది. మళ్ళీ ఆ ఇంట్లోనే చేరి కూతురికి రక్షణగా ఉంటుంటాడు. విలన్ ప్రయత్నాలన్నీ తెలుసుకుంటూ ఎదుర్కొంటాడు. చివరికి విలన్ ను కుక్కల గ్యాంగ్ తోటి చంపిస్తాడు. అప్పుడు కూతురు ఇతన్ని గత జన్మలో తమ దగ్గర ఉన్న కుక్క అని గుర్తిస్తుంది. తరువాత ప్రేమిస్తుంది. పెళ్ళి కూడా చేసుకుంటుంది. అంతే శుభం." అన్నాడు చంద్రమౌళి.


వీలైనంత తొందరగా, వీలైనంత వివరంగా కథను చెప్పడం ముగించాడు. పాపం నిజంగానే నక్కేశ్వరరావు బాగా ఇంప్రెస్ అయ్యాడు.

"చంద్రమౌళి ఇదేదో ఈగ సినిమాలాగుందే " అంటేను...

"సార్ ! అది ఈగ ఇది కుక్క. చాల తేడా వుంది. కుక్క మనిషికి అత్యంత విశ్వాసమైన జంతువు. కాని ఈగ అలా కాదు. మనిషికి వ్యాదులు అంటించే నీచగుణం కలది. కాని కుక్క అలా కాదు సార్. దీనికే ఎక్కువ మార్కులు పడతాయి. ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. ఈగను చుసిన వాళ్ళు కుక్కను చూడరా సార్ ! ఫస్ట్ హాఫ్ అంతా గ్రాఫిక్ డిజైన్ చేసి కుక్కను హైలైట్ చేస్తాము. కుక్క సెంటిమెంట్ చాలా బాగా వర్క్ అవుట్ అవుతుంది. జనంకి కూడా కుక్క మీద సానిభూతి వుంటుంది కుక్కను ప్రేమించని వాడు ఎవడు ప్రపంచంలో ఎవడు ఉండడు సార్."

"బావుందయ్యా ఇదేదో మనకు పనికివచ్చేట్టుగా వుంది. ఇందులో ఇంకాస్త సెంటిమెంట్ సీన్లు చొప్పించి, ఫైట్లు హైలైట్ చేస్తే సినిమా ఎక్కడికో వెళ్తుంది. మనం తప్పకుండా ఈ ప్రాజెక్ట్ చేద్దాం" అన్నాడు నక్కేశ్వరరావు.

చంద్రమౌళి ఆనందానికి పట్టపగ్గాల్లేవు. అప్పుడే సినిమా ఇండస్ట్రీ అంతా తన ముందు క్యూ కట్టినట్లు కలలు కంటున్నాడు.



ఎ క్కడో కొండకోనల్లో పుట్టినవాళ్లే గిరిపుత్రులు కారు. సిటీలో పుట్టి పెరిగినవాళ్లు కూడా గిరిపుత్రులే. ఆ కొత్త నిర్వచనం తెలిసొచ్చేసరికి సారంగపాణి వయసు యాభై అయిదు. ఇంకో మూడేళ్ళలో అతడు రిటైరవుతున్నాడు. కాగా, అతడి సొంతింటి కల వయసు నలభై సంవత్సరాలు.

సరిగ్గా పదిహేనేళ్ల వయసులో ఉన్నప్పుడు లోకంలో సౌకర్యవంతంగా తల దాచుకోవాలంటే సొంతిల్లు ఉండాల్సిందేనన్న విషయం అపుడే... అతడికి తొలిసారిగా అవగాహనకి వచ్చింది.     అడిగినంత అద్దె చెల్లిస్తున్నా... పరాయితనం తప్ప స్వతంత్రత ఇసుమంతైనా లేని అద్దె ఇంట్లోనే పుట్టి పెరిగాడతడు. అసలే అది అద్దె కొంప. దాంతో సంక్రమించిన ద్వితీయశ్రేణి పౌరసత్వం. అడుగేయాలంటే ఇంటివాళ్లని అడిగే వేయాలి. అడుగడుగునా కనిపించని సంకెళ్ళతో కాలు ముందుకు పడదు. స్వేచ్ఛగా సెకండ్ షో సిన్మా చూసేందుకు వీల్లేదు. గట్టిగా మేకులు కొట్టి నచ్చిన కేలండర్ తగిలించుకోడానికి అసలు వీల్లేదు. నల్లాలో నీళ్ళొచ్చినా ఇంటివాళ్లకే మొదటి బిందె హక్కు. వాకిట్లో ఏ సైకిలో, స్కూటరో పెట్టుకోడం కుదరదు. ఎందుకంటే, ఆ జాగా ఇంటివాళ్ళదే. అలా సైకిల్ పెట్టుకున్నందుకు ఓసారి పెద్ద తగువై ఏకంగా ఇల్లే మారాల్సి వచ్చింది. అరిటాకు మీద ముల్లు పడ్డా... ముల్లు మీద అరిటాకు పడ్డా నష్టం అరిటాకుకే. అద్దెకున్నవాళ్లకి ఆ సామెత కరెక్ట్ గా సూటవుతుంది.

ఇంటివాళ్ళకి నచ్చకపోయినా, అద్దెకున్నవాళ్లకి నచ్చకపోయినా కంపల్సరీ ఆ ఇల్లు ఖాళీ చేయాల్సిందే. పిల్లి తన పిల్లల్ని ఇల్లిల్లూ తిప్పినట్టు... గవర్నమెంట్ స్కూల్లో టీచర్ గా పనిచేస్తున్న తన తండ్రి అస్తమానం అద్దె ఇల్లు తిప్పేవాడు. ఇల్లు మారడం అంటే ఓరకంగా నరకం. సెలవు పెట్టి ఓరోజంతా సామాన్లు సర్ది, కొత్తింటికి చేర్చాలి. దాంతో, ఒళ్లు హూనమై జ్వరం వచ్చినంత పనయ్యేది. మారిన ఇంట్లో నెల్లాళ్లయితే గానీ, ఏ వస్తువెక్కడుంటుందో తెలిసేది కాదు. అంతా అయోమయమైపోయేది. అన్నిటికీ మించి... ఓ వంద గజాల స్థలంలోనైనా సొంతిల్లు అమర్చుకోవడం ఎంత అవసరమో తండ్రి చనిపోయిన తర్వాతే సారంగపాణికి బాగా తెలిసొచ్చింది.

ఉంటోంది అద్దె ఇంట్లో కదా! హఠాత్తుగా గుండెపోటొచ్చి ఆస్పత్రిలో కన్నుమూసిన తండ్రి శవాన్ని ఇంటికి తీసుకొచ్చేందుకు అద్దెఇల్లు పెద్ద అడ్డంకిగా మారింది. ఇంటిఓనర్లు 'ససేమిరా... కాదు, కూడద' న్నారు. బతికున్నంత కాలం దర్జాగా గేటు తీసుకుని ఇంట్లోకి వచ్చే నాన్న... నెలనెలా జీతం రాగానే ఫస్ట్ తారీఖున క్రమం తప్పకుండా అద్దె డబ్బులు చెల్లించే నాన్న... ఆఖరి ఊపిరి వదిలేసాడని తెలిసేసరికి... అద్దె ఇంటి గేటు శాశ్వతంగా మూసుకుపోయింది. ఆ పరిస్థితుల్లో ఏం చేయాలో తోచలేదు పదిహేనేళ్ళ సారంగపాణికి. నాన్న శవం మీద కుప్పకూలి అదేపనిగా ఏడుస్తున్నాడు. ఆ ఏడుపు కూడా ఆస్పత్రిలో నిషేధం. ధవళవస్త్రాల నర్సు వచ్చి గట్టిగా గద్దించింది. దాంతో, వచ్చే వెక్కిళ్లనీ, ఏడుపునీ గొంతులోనే నొక్కి పెడుతూ అమ్మ చీరకొంగుని అదిమిపట్టుకున్నాడు. ఆ సమయంలో అమ్మని చూస్తే తెగ జాలేసింది సారంగపాణికి. నాన్నే అన్నీ అనుకుని ఆయన వేలు పట్టుకుని ఎపుడు ఆ ఇంటికొచ్చిందో... అప్పట్నుంచి బయట లోకాన్నే చూళ్ళేదు. ఆమె లోకం నాన్నే అయ్యాడు. దాంతో, ఇంటి గడప దాటే అవకాశమే ఆమెకు రాలేదు. నిండు నూరేళ్ళూ నీ తోడుంటాననీ... నమ్మించి తాళి కట్టిన నాన్న అమాయకురాలైన అమ్మని ఈ లోకంలో ఒంటరిగా వదిలి మోసం చేసాడు.

నాన్న పోవడంతో ఇంటిపైకప్పు కూలిపోయిందనే విషాదం ఓపక్క ఉప్పెనయి కమ్మేస్తుంటే... నుదుట రూపాయి నాణెమంత ఎర్రెర్రని

కుంకుమతో కనిపించే తల్లికి నాన్న తోడు లేకపోయిందనే ముప్పిరిగొన్న బాధ ఇంకోవంక. అంత చిన్నవయసులోనే తల్లడిల్లిపోయాడు సారంగపాణి. నాన్న పోవడం... నిజంగానే ఇంటికప్పు కూలిపోవడం. దాంతో, రోడ్డునపడ్డట్టయింది. స్నేహితులు, సన్నిహితులు, బంధువుల సలహాల్తో... విధిలేని పరిస్థితుల్లో ఆస్పత్రినుంచి శవాన్ని ఏకాఎకి శ్మశానానికే తీసుకెళ్ళాల్సి వచ్చింది. అలా, అంబులెన్స్ లో నాన్న శవాన్ని తరలిస్తున్నప్పుడు... ఈ లోకంలో ఇంతమంది మనుషులున్నా తనకూ, తన తల్లికి ఎవ్వరూలేరనే విషయం బోధపడింది. కనీసం బతికుండగా కాకున్నా... ఈ ప్రపంచం నుంచి సెలవు పుచ్చుకొనేలోగా... ఓ పూరిపాకైనా సొంతంగా సమకూర్చుకోవాలనుకున్నాడు సారంగపాణి. నాన్న అద్దె ఇంట్లో ఉండబట్టే కదా... అనాథ శవమైపోయాడు.

నాన్న గుర్తొచ్చినప్పుడల్లా ఆ బాధ సారంగపాణి గుండెల్ని మెలితిప్పేస్తుంటుంది. సొంతింటి అవసరాన్ని గట్టిగా గుర్తుచేస్తుంటుంది.

"మొత్తానికి మన సారంగపాణి ఓ ఇంటివాడయ్యాడు..." జీవితంలో మొదటిసారి చెవుల్లో అమృతం పోసినంత తీయగా ఆ మాటల్ని విన్నాడు సారంగపాణి. 'ఓ ఇంటివాడయ్యాడు...' చుట్టూ చేరినవాళ్ళంతా పొగుడ్తుంటే... ఒళ్ళు పులకరించిపోయింది. పట్టరాని ఆనందంతో పొంగిపోయాడు సారంగపాణి. ఉదయాన్నే కొత్తింట్లో గృహప్రవేశం జరిగిపోయింది. ఇక, ఇపుడు సత్యనారాయణ వ్రతం చేసుకోవడమే మిగిలింది. బంధువుల్తో ఇల్లంతా కిటకిటలాడ్తూ పండగ వాతావరణాన్ని తలపిస్తోంది. ఇంటిగడపలకు పసుపు రాసి కుంకుమబొట్లతో తీర్చిదిద్దారు.

అంతేనా... పచ్చపచ్చగా మామిడితోరణాలు కట్టారు. వెల్లవేసిన గోడలేమో... కొత్త సువాసనల్తో అలరారుతున్నాయి. ఎర్రపంచె కట్టుకున్న పంతులుగారు వచ్చారు. వ్రతానికి కావాల్సిన వస్తువుల్ని అడిగి మరీ అందుబాటులో పెట్టుకుంటున్నారు.

"ఏమండీ... ఇక్కడున్నారా? మిమ్మల్ని ఈ పంచె కట్టుకోమన్నారు పంతులుగారు. సత్యనారాయణ వ్రతం కదా!" గతరాత్రే అర్ధాంగిగా తన జీవితంలోకి అరుదెంచిన సౌజన్య అందించిన పంచె అందుకున్నాడు సారంగపాణి.

అపుడతని వయసు పాతికేళ్ళు. బ్రహ్మచారి పెళ్ళిచేసుకుంటే ఇల్లాలొచ్చి ఓ ఇల్లు ఏర్పడుతుందని అపుడు తెలుసుకున్నాడు. ఇంకా అంతగా జన సంచారం లేని కొత్తగా డెవలప్ అవుతున్న శివారు ప్రాంతంలో రోడ్ సైడు కార్నర్ లో ఓ చిన్ని ఇల్లు. ఆ ఇంట్లోకి అడుగుపెట్టగానే ముందుగా ఓ హాల్. రెండు గదులు. ఓ కిచెన్. ఇంటి ముందు వాకిలి. వెనుక పెరడు. పెరట్లో ఇంటి అవసరాలకు పనికొచ్చేలా కూరల మొక్కలు. వాకిట్లో పరిమళాలు వెదజల్లే మల్లె, మరువం, గులాబిలాటి కొన్ని పూలమొక్కలు... ఆ ఇంటి చుట్టూ ప్రహారీగోడ. మధ్యలో చిన్న గేటు. ఆ గేటుకి ఈ పక్క నల్లటి పలకపై మిలమిల మెరిసే అక్షరాలు... 'సారంగపాణి'. అల్లంత దూరం నుంచి ఆ అక్షరాల్ని అదేపనిగా, తదేకంగా చూస్తూ ఇక, ఆనందం పట్టలేక దగ్గరకొచ్చి చేరుమాలుతో ఆ నల్లపలకకు అంటిన దుమ్ముని తుడిచేస్తాడు. ఆ వ్యక్తి ఎవరో కాదు ఖచ్చితంగా సారంగపాణే.

ఎంతో శ్రద్ధగా పంతులుగారు సత్యనారాయణస్వామి కథ చెప్తుంటే... వింటూ ఇదే కథని తను కట్టుకునే సొంతింట్లో వినాలనే తాపత్రయంతో సారంగపాణి అలా కలలోకి వెళ్ళిపోయాడు.

రోజులు గడిచిపోతున్నాయి. రోజురోజుకీ సారంగపాణికి వయసు పెరుగుతోంది. ఆయన సొంతింటి కలకి కూడా.

ఈమధ్యే నాన్నని వెతుక్కుంటూ అమ్మ వెళ్లి పోయింది. ఇంట్లోకి కొత్త తరం వచ్చింది. పాప, బాబు. వాళ్ల చదువులు, ఫీజులు... అన్నీ ఆ జీతం డబ్బుల్తోనే. ఓ పక్క అడ్డూ అదుపు లేకుండా పెరుగుతున్న ఖర్చులు. పాప డిగ్రీ చదువైపోగానే పెళ్లి పీటలలెక్కింది. ఆ ఖర్చుసారంగపాణి తట్టుకోడానికి సారంగపాణి అప్పు చేయాల్సివచ్చింది. పరిస్థితులు చూస్తుంటే... సొంతింటి కల ఈ జన్మకి నెరవేరేటట్లు కనిపించడం లేదు. అయినా, ఎక్కడో ఏదో చిన్న ఆశ.

ఉద్యోగం నుంచి రిటైరైపోయేలోగా ఎక్కడో ఏమూలో కనీసం వంద గజాల స్థలంలో ఓ పూరిపాకైనా వేసుకోవాలనే ఆశ. సారంగపాణి ఆఫీసుకెళ్లి వస్తూ భూముల ఆరాలు తీసేవాడు. ఏయే ప్రాంతాల్లో భూములు ఎంతెంత ధరలు పలుకుతున్నాయో తరచి తరచి తెలుసుకునేవాడు. అయితే, అపార్ట్ మెంట్ కల్చర్ కి సారంగపాణి విరుద్ధం. పిచ్చుకగూళ్ళలా ఉండే ఆ ఫ్లాట్ లలో జీవితం ఊపిరాడక ఉక్కిరిబిక్కిరిగా ఉంటుందనేవాడు. సిటీలో ఎక్కడ చూసినా భూముల ధర ఆకాశాన్నంటులోంది. కొనడం మాట దేవుడెరుగు. విన్లేని పరిస్థితి కూడా. చుక్కల్నంటే ఆ ధరల్తో భూమి కొని సొంతిల్లు కట్టుకోవాలంటే... ఈ జీవితం, జీతం చాలదని తేలిపోయింది. ఎంత పొదుపుగా ఉండి, ఎన్ని చిటీలు కట్టినా సొంతింటి కల సాకారం కావాలంటే మరో జన్మ ఎత్తాల్సిందేననే నైరాశ్యం నానాటికీ సారంగపాణిలో కలుగుతోంది. లోకంలో తనసొంతానికి ఓ ఇల్లు ఉందనిపించుకోవడం ఎలా... ఎలా? అవే ఆలోచనల్తో రాత్రుళ్ళు నిద్రకు దూరమవుతున్నాడు. ఒకవేళ ఏ అర్ధరాత్రో, అపరాత్రో నిద్రలోకి జారుకున్నా పలవరింతల్తో లేచి కూచునేవాడు. ఆయనగారి కలవరింతలకి హడలిపోవడం అలవాటైపోయిందామెకి. ఆ వెంటనే, గ్లాసుడు మంచినీళ్లిచ్చి కలవరింతల కారణం అడిగేది. విషయం చెప్పలేక సారంగపాణి సిగ్గుపడిపోయేవాడు.

సారంగపాణి ఈమధ్య ఆఫీసునుంచి ఆలస్యంగా ఇంటికి చేరుకుంటున్నాడు. ఎంత లేటైనా ఏడున్నరకల్లా ఇంట్లో ఉండేవాడు. అయితే, రాన్రాను ఎనిమిది, తొమ్మిది గంటలవుతోంది. ఉండబట్టలేక కారణం ఆరాతీసింది సౌజన్య."ఆ చివర్నుంచి ఈ చివరిదాకా నగరం ఈదాలిగా..." ఆన్సరిచ్చేవాడు సారంగపాణి. అంతలోనే నవ్వుతూ -"సిటీ బాగా ఇరుకైపోయింది. రోడ్లు పట్టనన్ని వెహికల్స్ వచ్చాయి... ఇక్కడికి వలసలు పెరిగాయి. ఎక్కడెక్కడ్నుంచో లక్షల్లో జనాలు వచ్చిచేరారు. దాంతో అడుగడుగునా ట్రాఫిక్ జాంలే. రెడ్ సిగ్నల్సే. ఓ ఫర్లాంగు దూరం అధిగమించాలంటే అరగంట దాట్తోంది..." వింటోంది సౌజన్య.

"మనమూ ఏ కొండకోనలకో వలసవెళ్లిపోవాల్సిందే. ఇక, ఈ సిటీలో ఏమాత్రం బతకలేం. నెల్లాళ్లు కష్టించి సంపాదించిన జీతం రాళ్లలో పావు వంతు ఇంటద్దెకే పోతోంది..." చెప్పేసాడు సారంగపాణి. ఆమె మధ్య తరగతి గృహిణి. సారంగపాణి మాటల్ని అర్ధం

చేసుకోవడం... దానికి తిరిగి సమాధానం చెప్పడం ఆమెకి తెలియదు. ఓరోజు సారంగపాణి ఆనందంగా ఇంటికి వచ్చాడు. చేతుల్లో స్వీట్ బాక్స్.

"ఏంటి సంగతి ?" భర్త మొహంలో సంతోషాన్ని చూస్తూ అడిగింది సౌజన్య .

"శుభవార్తే ... మనం ఇంటి వాళ్ళమవుతున్నాం ... " చెప్పాడు

"ఏంటి ... మళ్ళీ చెప్పండి " అర్థం కానట్టు మొహం పెట్టి అడిగింది సౌజన్య .

"పిచ్చి మొద్దూ .... నేను చెప్తోంది నిజమే . ఇన్నాళ్ళ సొంతింటి కల సాకారం అవబోతోంది. అంటే, మనం జమీందార్లం అవుతున్నామన్నమాట ... "

"జమీందార్లమా .... ?" ఆశ్చర్యంగా చూసింది సౌజన్య .

జమీన్ అంటే అర్థం తెలిక అలా అడుగుతున్నావ్ . జమీన్ అంటే భూమి. కించిత్ స్వంత భూమి వుంటే జమీందారన్నమాటేగా.... మనకూ ఓ చిన్న స్థలం, ఆ స్థలంలో మనిద్దరం సౌకర్యవంతంగా ఉండేలా ఓ చిన్నిల్లు ... చెప్తూ ఆనందపడిపోతున్నాడు సారంగపాణి.

"అన్నట్టు .... ఆ ఇల్లు నీకూ నచ్చుతుంది ... " నమ్మకంగా చెప్పాడు సారంగపాణి.

"అవునా ...?" అంది సౌజన్య.

ఆ మర్నాడు, ఆఫీసుకి సెలవు పెట్టి మరీ తీసుకోబోతున్న స్థలం చూపించేందుకు సౌజన్య తో బయలుదేరాడు సారంగపాణి . అదో మారుమూల పల్లెటూరు. ఆ ఊరు చేరేందుకు అందుబాటులో వున్న అన్ని రకాల వాహనాలు వినియోగించాల్సి వచ్చింది . ముందు బస్సు, తరవాత రైలు, ఆ తరవాత అడ్డంగా వున్నా ఏరుని దాటేందుకు పడవ... అంతేనా , ఆ తరవాత రెండు కిలోమీటర్ల దూరం కాలినడక .

వంటినిండా భూదేవి సింధూరం పూసుకుందా ... అనిపించేలా ఎర్రమట్టి రాదారిలో నడిచి వెళ్ళారిద్దరూ .

"ఇంకెంత దూరం ..??" నడవలేక అలసిపోయినట్లు కనిపించింది సౌజన్య .

"ఇంకెంత ... దగ్గరే .... " అంటూ చక చకా నడిచేస్తున్నాడు సారంగపాణి. ఆ ఊళ్ళో వంద గడపలు లేవు. చూడ్డానికి చిన్నపాటి ఇళ్ళు కూడా లేవు. అన్ని పాకలే . రెళ్ళు గడ్డి పరచిన పై కప్పులే .

ఎత్తైన ఏటవాలు కొండపైకి తీసుకెళ్తున్నాడతడు. "ఇంకా ఎక్కడికి..?" మనింటి దగ్గరకే .... అని కొండ పై భాగానికి తీసుకెళ్ళాడు. అంత పైన వరుసగా కొన్ని పాకలున్నాయి . చుట్టూ దడి వేసి మొక్కలతో కట్టిన కంచె . ముందు వాకిలి . వెనుక కాస్తంత ఖాళీ జాగా .

ఆచ్చం పర్ణశాల లాగా వుంది కదూ.. ఉద్యోగ జీవితం అయిపోయాక ఎలాగో అంత అద్దెలు పెట్టి ఆ సిటీ లో ఉండలేము. అలాగని ఏ శివార్లలో స్థలం కొందామన్నా అది ఈ జన్మకి తీరే కల కాదు. ఆలోచించి ఆలోచించి ... ఇదిగో ఈ నిర్ణయానికి వచ్చా. ఇక్కడెంతో ప్రశాంతంగా వుంటుంది. ధ్వని, వాయు, జల కాలుష్యాలు అసలుండవు. అన్నింటికి మించి ... ప్రతిక్షణం ప్రత్యక్ష ప్రసారాల గోల వుండదు. అంతేకాదు ఇక్కడంతా ఎవరి కూరగాయలు వాళ్ళే పండించుకుంటారు. వాకిట్లో పూలమొక్కలు వేసుకుంటారు. పెరట్లో బీర, చిక్కుడు, దొండ, గుమ్మడి పాదులు వేసుకుంటారు. అంతేనా .... స్వచ్ఛమైన గాలి , వెలుతురూ, అంతకుమించి చిక్కని గేద పాలు దొరుకుతాయక్కడ. అంటే ... స్వచ్ఛమైన జీవితం అందుకోవచ్చన్నమాట ...

నగర జీవితానికి దూరంగా కొండకోనల్లో వుందాప్రాంతం. అత్యాధునిక సౌకర్యాలు లెవ్వు కాబట్టి అక్కడ వుండే జనాలు తక్కువే. పల్లెపల్లెల్నుంచి పట్టణాలకు వలస ఎక్కువైపోయింది. ఫలితం ... గువ్వలెగిరిపోయిన తరవాత ఖాళీ అయ్యి బావురమంటున్న గూడులా పల్లె తల్లడిల్లుతోంది. సారంగపాణి ఆ విషయమే చెప్తూ ... "నిజానికి ఇవి జనవాసాలే. ప్రజలు కరువై వెలితిగా కనిపిస్తున్నాయి అంతే " సౌజన్య వింటోంది ...


భర్త చెప్తున్న దాంట్లో వాస్తవముంది అనిపించింది. "ఇంకా ఉద్యోగం వుంది కాబట్టి సిటీలో ఉండాల్సివస్తోంది. ఆ తరవాత అక్కడుండే అవసరమే లేదు . ఎక్కడో అక్కడ బతికున్నన్నాళ్ళూ ఉల్లాసంగా.. ఉత్సాహంగా.. ఉండాలి... " సారంగపాణి అన్నాడు. ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండాలంటే ఈ కొండ కొనల్లోనే బ్రతకాలి. నగర పుత్రులుగా కాకుండా గిరిపుత్రులు గానే బ్రతకాలి. ఇంత

జీవితం      చూసిన తరవాత నాకు అనిపించింది ఇదే.

ఆయన మాటలకు ఒక్క నవ్వుతోనే వత్తాసు పలికింది సౌజన్య .... అది ఇష్టమో .. అయిష్టమో తెలుసుకోలేక పోయాడు సారంగపాణి.

ఆర్నెల్ల తరవాత -

సారంగపాణి , సౌజన్య ల కృషి అక్కడ కనిపించింది. వాళ్ళిద్దరూ వాకిట్లోకి రాగానే ఆత్మీయంగా పూలమొక్కలు ఆహ్వానం పలికాయి. ఇక పెరట్లో ఆకుపచ్చదనం      వెల్లివిరుస్తూ కూరల మొక్కలు 'రా... రమ్మం'టూ పిలుస్తున్నాయి.




త పశ్శక్తి సంపన్నుడైన ఒక స్వామీజీ ఒకసారి ఒక పట్టణానికి భక్తులకు ప్రవచనాలను తెలియపరచడానికి విచ్చేశారు. ఆయన వివరించిన సనాతన ధర్మాలు, ఆచార సాంప్రదాయాలు చాలా భక్తి శ్రద్ధలతో విన్నారు పుర ప్రజలు. ఆయన వాగ్ధాటికి ముగ్ధుడై ఒక భక్తుడు స్వామిని భిక్ష స్వీకరించవలసిందని ప్రార్ధించాడు.

సాధారణంగా జప తపాదులు చేసుకునే స్వామీజీ ఎవరి గృహాలకు భిక్షకు వెళ్లరు. వారి గృహస్థు ధర్మం స్వామి ధ్యానానికి ఏమైన భంగం వాటిల్లుతుందేమో అని ఒప్పుకోరు. కానీ ఆ భక్తుడు మరీ ఆర్తిగా ఎంతో భక్తితో ఆహ్వానించేసరికి ఇక కాదనలేక శిష్యులకు సరే వెళదాము అని తన అంగీకారం తెలిపారు. ఆ భక్తుడు ఎంతో సంతోషించి స్వామికి ఇచ్చే విందు ఎంతో ఘనంగా శుచిగా శుభ్రంగా ఉండాలన్న ఆలోచనలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నాడు.ఈ విషయం తన భార్య చెవిన వేశాడు.ఆమె కూడా ఎంతో సంతోషించింది. సాక్షాత్తూ భగవంతుడే మన ఇంటికి విచ్చేసి విందారగిస్తానంటే మనమెంతో అదృష్టం చేసుకున్నాం అని మురిసిపోయింది. ఇక స్వామికి ఏమి చేసిపెట్టాలి ఎలా చెయ్యాలి అని ఆ దంపతులు తర్జన భర్జన పడుతున్నారు. అతడి


తల్లి ఒక సలహా ఇచ్చింది. ఇంట్లో ఎప్పుడూ మనం చేసుకుంటున్నట్లు వద్దు. అన్నీ సరైన రుచిలో కుదరకపోవచ్చు. ఒక వంటావిడను పెడదాము అని ..ఈ ఆలోచన అందరికీ నచ్చింది, సరే అనుకుని మాంచి పేరున్న వంటావిడను పిలిపించారు. ఆరోజు చెయ్యాల్సిన శాకపాకాలన్నీ వివరంగా చెప్పారు. స్వామీజికి మరింత శుచిగా, శుభ్రంగా వండాలన్నారు, ఆవిడ సరే అని ఒప్పుకుంది.

మరునాడు స్వామీజి తన శిష్యులతో భక్తుడి ఇంటికి వేంచేశారు. ఆ భక్త దంపతులు స్వామికి ఎంతో భక్తితో పాద పూజ చేశారు. వారు ఆశీనులయ్యాక భక్తులకు భగవంతుడి గురించిన మంచి మాటలు తెలియచెప్పారు. అపరాహ్న వేళ అవటంతో స్వామీజికి వారి శిష్యులకు షడ్రశోపేతమైన భోజనం ఎంతో భక్తితో శ్రద్ధగా ఆ దంపతులిద్దరు వడ్డించారు. స్వామి కూడా ఎంతో ముచ్చట పడ్డారు వారి భక్తికి..

స్వామి కాసేపు విశ్రమించడానికి ఏర్పాట్లు జరిగిపోయాయి. సాయంసంధ్య వేళనుండి స్వామి ఆలోచనా విధానంలో ఏదో మార్పు రాసాగింది. అక్కడ ఉన్న వస్తువులు ఎంతో ఖరీదైనవి కావడంతో కొంచెం కొంచెం ఆకర్షణకు లోనవటం ప్రారంభమైంది. ఈ వస్తువులు మనతో తీసుకువెళ్తే ఎలా ఉంటుంది అని ఇలా రకరకాలుగ ఆలోచనలు రాసాగాయి. స్వామీజిలో అంతర్మధనం ప్రారంభమయింది. నాకు ఇలా ఎందుకు జరుగుతోంది, జపతపాది ధ్యానాల వలన ఎంతో స్థిత ప్రగ్నతతో ఉండే నాకు ఏమయింది అని ఆలోచించి ఒకసారి ధ్యానం లోకి వెళ్లారు. అపుడు తెలిసింది ఆయనకు ..మధ్యాహ్నం తాను తీసుకున్న ఆహార ప్రభావం అని..

మానవ మాత్రులమైన మనకు ఇంత విశ్లేషణా ధోరణి ఉండక పోవచ్చు కాని స్వామి విషయం గ్రహించేశారు. అపుడు ఆ దంపతులని పిలిపించారు. వారు ఎంతో వినయంగా స్వామి వద్దకు వచ్చి నిలుచున్నారు. స్వామి మధ్యానం వంట వండిన వారు ఎవరని ప్రశ్నించేసరికి ఏమైన అపరాధం జరిగిందేమో అని బిత్తరపోయారు. ఒక వంటావిడతో ఎంతో శుచిగా శుభ్రంగా వండించాము అని శెలవిచ్చారా దంపతులు . ఐతే ఆవిడను పిలవండి అని అన్నారు స్వామి. ఆవిడ తత్తరపాటుతో వచ్చి స్వామి ముందు నిలబడింది. మీరు వంటలో వాడిన కూరలు ఎక్కడివి, వండేటపుడు ఏమి ఆలోచిస్తున్నారు అని స్వామి అడిగారు. ఆవిడకు ముందు ఏమీ అర్థం కాలేదు.చాల మటుకు ఇంట్లో పెరట్లో కూరలు కొన్ని బయట నుండి పనివాడు తెచ్చాడు అని చెప్పింది. మరి వండేటపుడు ఏమి ఆలోచిస్తున్నావ్ అని స్వామి అడిగారు. ఇక వంటావిడకు చెప్పక తప్పలేదు అసలు విషయం .. ఎంతో ధనవంతుల కుటుంబం కదా వండగా మిగిలిన వంటనూనె, పప్పులు, కూరలు అన్నీ వాళ్లకు తెలిసి కొన్ని తెలియక కొన్ని ఎలా పట్టుకువెళ్లాలా అని ఆలోచిస్తూ వంట వండాను అని చెప్పింది..

అప్పుడు స్వామి ఇలా వివరించారు.. చూశారా కేవలం వంట చేసేటపుడు ఉన్న ఆలోచనా విధానాలకే మన మనస్సుకు ఇంత మార్పు వస్తే ఇంక వాటిని పండించడానికి దానిని మనం స్వీకరించేటపుడు అనగా భుజించేటపుడు మనం చేసే ఆలోచనలు మన శరీరం మీద ఇంక ఎంత ప్రభావం చూపుతాయో కదా. కాబట్టి మనం ఏ పని చేసినా త్రికరణ శుద్ధిగా అంటే మనసా వాచా కర్మణా అనే ధ్యాసలొ చేయాలి..అపుడు వ్యక్తులు కుటుంబం తద్వారా దేశం బాగుంటాయని స్వామీజి శలవిచ్చారు.




madyapradesh- comedy story

ఇప్పుడున్న స్థాయిలో మద్య వినియోగం కొనసాగితే...తదుపరి సంవత్సరాలలో మార్పులు ఎలా ఉంటాయంటే...

రాష్ట్రం పేరు: మద్యప్రదేశ్

రూలింగ్ పార్టీ పేరు : పార్టీ

పార్టీ సింబల్ : వైన్ గ్లాస్( ఇది మరీ అభ్యంతరకరంగా ఉందనిపిస్తే...బాటిల్...)

మేనిఫెస్టోలోని ముఖ్యాంశాలు:

1. ప్రభుత్వానికి అత్యధిక ఆదాయం లభించేది...మద్యం అమ్మకం ద్వారా కాబట్టి మద్యం కొనేవారికీ, వాడే వారికీ అన్ని స్థాయిల్లో రిజర్వేషన్లూ రాయితీలు..

2. నీళ్ళు, పాలు న్యూస్ పేపర్లు ఇళ్ళకు ఉదయాన్నే సరఫరా చేసే విధంగానే మద్యం కూడా సప్లయ్ చేయడానికి ఏర్పాట్లు

3. డ్రాట్ బీరు పైప్ లైన్స్ లో ఇంటింటికి సరఫరా చేయడానికి కావలసిన సాంకేతిక పరిజ్ఞానం కోసం ఫ్రాన్స్ కంపెనీతో ఒప్పందం.

4. మద్యం ఇంటికే సరఫరా అవడం వలన ఎవరూ తాగి డ్రైవ్ చెయ్యరు కనుక రోడ్డు ప్రమాదాలు తగ్గిపోతాయి.

5. లాస్ట్ బట్ నాట్ ద లీస్ట్ : లివర్ ఆపరేషనూ, లివర్ ట్రాన్స్ ప్లాంటూ ఉచితం. (గత ఆర్థిక సంవత్సరంలో రోజుకు కనీసం ఆరు పెగ్గులు తాగిన వారికే ఈ సదుపాయం.)

మద్యప్రదేశ్ పాలక మండలి సభ్యులు:

1. కబీర్ దాస్

2. సుందరమ్

3. మహర్షి వైన్ తేయ

4. సారాభయ్ దేష్ ముఖ్

5. కల్లూ భాయ్ లల్లూరం

6. స్వామి జిన్ మయానంద

తాజా వార్త

ఈ సభ్యులందరూ స్కూళ్ళలో గ్లాస్ మేట్స్ అని ఓ పత్రిక హేళన చేస్తూ రాసింది. ఆ వార్తని ఖండిస్తూ ఆ పార్టీ అధ్యక్షుడు ఇచ్చిన వివరణ:

" ఇది తప్పుడు వార్త ..మా మీద బురద చల్లడానికే చేసిన ప్రయత్నం.

మా పార్టీ లోని సభ్యులెవరూ ఒకరోజు కూడా స్కూల్ లో అడుగు పెట్టనప్పుడు ఈ వార్త ఎలా నిజమవుతుంది?..ప్రజలే ఆలోచించాలి..

స్ఫూర్తి:1966 జ్యోతి మాస పత్రిక లో రమణ గారు వ్రాసిన ఒక ఐటం!




" ఏం మూర్తీ ఇవాళ ఉపవాసమా? "అన్న పిలుపుతో సిస్టం లోంచి తల పక్కకు తిప్పాను. టిఫిన్ బాక్స్ పట్టుకుని నా ఎదురుగా నిల్చుని ఉన్నాడు రాజేష్. "అప్పుడే లంచ్ టైం అయ్యిందా? " అప్రయత్నంగా నాలోంచి రాబోయిన ప్రశ్నను అమాంతం మింగేసాను. ఎందుకంటే, రాజేష్ బాక్స్ పట్టుకుని తయారైతే లంచ్ టైమూ, బ్యాగ్ పట్టుకుని తయారైతే ఇంటికెళ్ళే టైమూ అయినట్టే. అందులో ఎలాంటి సందేహమూ అవసరం లేదు. అతడి పంక్చువాలిటి మీద అఫీసులో అందరికీ అంత కాంఫిడెన్స్. అంతే కాదు, ఎవరి వాచి అయినా ఆగిపోతే రాజేష్ బయల్దేరే టైముని బట్టి సెట్ చేసుకోవడమూ మాకలవాటే.

"లేదు లేదు.. వచ్చేస్తున్నా.."అంటూ సిస్టం టర్న్ ఆఫ్ చేసి అతడి వెనకాలే క్యాంటీన్ కేసి నడిచా. బాక్స్ ఓపెన్ చేసి తినడంలో నిమగ్నమైపోయాడు రాజేష్.. అతడు తినే పద్ధతి చాలా విచిత్రంగా ఉంటుంది. చూసిన వాళ్ళకు మూడు అనుమానాలు కలుగక మానవు..స్పీడుగా తినే పోటీ ఏమైనా పెట్టారా, లేక అతన్నెవరైన తరుముతున్నారా, లేదా తిన్న వెంటనే ఎక్కడికైనా పరుగెట్టాలాని.. కానీ ఇవేవీ కావని తెలిస్తే మాత్రం మరి అంత స్పీడుగా తినడమెందుకని అశ్చర్యం  కలుగక మానదు. ఈరోజు మా ఆవిడ లంచ్ బాక్స్ సర్ది ఇవ్వలేదు. పొద్దున తాను వంట చేసే మూడ్ లో లేదు. ఆమాటకొస్తే నేనూ అఫీస్ కొచ్చే పరిస్థితుల్లో లేను. కానీ ఒక్క రోజు లీవ్ అడిగే పాపానికి మా బాసు సాధించే పద్ధతులకు భయపడి ఎలాగోలా వచ్చేసాను. పొద్దున్నే ఇంటి ఓనరుతో మొదలైన గొడవ మా ఇద్దరి మూడ్ నీ చెడగొట్టింది. ఏదో వాళ్ళింట్లో అద్దెకున్నామనే లోకువ తప్ప అదేమన్నా గొడవ చేసేంత పెద్ద కారణమా?  ఇంటి పక్కనున్న ఖాళీ జాగా లో పిల్లలు క్రికెట్ ఆడుతూ కొట్టిన బంతికి కిటికీ అద్దం ముక్కలైతే అది మా నేరమా? అంటే, చుట్టు పక్కల్నుంచి  వాళ్ళింటికి ఎలాంటి ప్రమాదం వస్తోందో కూడా కనిపెట్టుకు ఉండాలట...అది అద్దెకున్న వాళ్ళ కనీస ధర్మమట... ఆ గొడవ కాస్త పెద్దదై ఓనరు ఈక్షణాన ఇల్లు ఖాళీ చేసేయండని రంకెలేయడమూ నేనూ కాస్త గట్టిగానే అలా కుదరదు, మినిమం త్రీ మంత్స్  టైం ఇవ్వకపోతే పోలీస్ కంప్లైంట్ ఇవ్వాల్సొస్తుందని ఇంకా గట్టిగా రివర్స్ తిరగడమూ జరిగిపోయాయి.. సరే, ఏదేమైనప్పటికీ అద్దెకున్న వాళ్ళందరూ అరిటాకులే, ఓనర్లందరూ ముళ్ళే...ఇక అద్దె ఇళ్ళ వేట మొదలెట్టాలి.. ఈలోగా ఏదోక తప్పు బనాయించి సాధించే ఓనరు దంపతుల కుట్రలను ఓ కంట కనిపెట్టుకుండాలి.. ఇలా రకరకాల ఆలోచనలతో ఎందుకో తినాలనిపించలేదు..మెల్లిగా రోడ్డున పడ్డాను కాస్త రిలీఫ్ గా కూడా ఉంటుందని...ఆఫీస్ కి యాభై అడుగుల దూరంలో ఉన్న టిఫిన్ సెంటర్ కెళ్ళి ఇడ్లీ టోకెన్ తీసుకుని , రోడ్డు మీద పోయే జనాలని చూస్తూ మెల్లిగా తింటున్నా.. ఎవరి గోల వారిది. పరుగెత్తే వాళ్ళు..ఫోన్లో మాట్లాడే వాళ్ళు...ఎవర్నెవరూ పట్టించుకునే టైం లేదు..ఈలోగా  హోటల్లోకి ఎంటరైన ఇద్దరు దృడకాయుల మీద పడింది నా దృష్టి ..అచ్చు సినిమాల్లో విలన్ల లాగే ఉన్నారు. వాళ్ళు నేరుగా కౌంటర్ దగ్గరకొచ్చి టోకెన్లేమీ తీసుకోకుండా మెల్లిగా కళ్ళతోనే  నావైపు చూపించుకుని మెల్లిగా ఏదో మాట్లాడుకోవడం చూసి మొదట ఆశ్చర్యం,  తర్వాత భయం రెండూ కలిగాయి నాకు.. చూసీ చూడనట్టు వాళ్ళనే గమనిస్తూ ఇడ్లీ ముక్కని చట్నీలోనూ సాంబారులోనూ ముంచుతూ నోట్లో తోసేస్తున్నాగానీ అది గొంతు దిగడం లేదు. అనుకున్నంతా అయ్యింది..ఛ..  ఓనర్లతో అంత గట్టిగా పోట్లాట వేసుకోవాల్సింది కాదు..వీళ్ళు వాళ్ళు పంపిన కిరాయి గూండాలే. ఒకడు ఏదో చెప్తున్నాడు... ఇంకొకడు తల ఊపుతున్నడు. వాడు ఔనన్నట్టూ.. వీడు కాదన్నట్టూ కాసేపు ఏదో గూడుపుటాణీ చేసుకున్నారు...ఏమీ ఎరుగనట్టు కౌంటర్ దగ్గరకెళ్ళి టోకెన్ తీసుకుని రెండు ప్లేట్లలో  టిఫిన్లు తెచ్చుకుని  తింటున్నారు..అదీ నా పక్కనే.. నా పై ప్రాణాలు పైనే పోయాయి. నేనెలాగూ బయటకు రావడానికి టైం పడుతుంది కదాని ఊహించి ఈలోగా ఏదోక టిఫిన్ తింటూ నన్ను గమనిస్తూ ఇక్కడే కాలక్షేపం చేయడానికి ప్లానన్న మాట... అయినా ఇంటి ఓనర్లకు అంత కక్ష, బ్యాక్ గ్రౌండ్ ఉన్నాయా..? ఏమో! టైం వస్తే కదా ఎవరి ప్రేమైన పగైన తెలిసేది... ఈలోగా నా జేబులోని సెల్లు రింగౌతోంది.. తీసి చూస్తే మా ఆవిడ..నేనేమైన తిన్నానో లేదో అడుగుదామని చేసుంటుంది. పాపం తనేమైనా తిన్నదో లేదో .. ఫోన్ తీసి మాట్లాడడానికి నాకు గొంతు పెగలడం లేదు.. తర్వాత మాట్లాడతానని మెస్సేజ్ పెట్టేసాను. ఈలోగా వాళ్ళు తినడం ముగించి  అటూ ఇటూ చూస్తూ మెల్లగా బయటకు నడిచారు.

మర్యాద రామన్నలో సునీల్ లాగా అయ్యింది నా పరిస్తితి. హోటల్ లోపల ఉన్నంత వరకే నా ప్రాణాలు సేఫ్..లంచ్ టైం కాస్తా దగ్గర పడింది. టిఫిన్ సెంటర్ నుంచి ఆఫీస్ కెలా వెళ్ళడం? మూర్తికి ఫోన్ చేసి అర్జెంటుగా ఇంటినుంచి ఫోనొస్తే వెళ్ళి పోయానని బాస్ కి రిక్వెస్టు  చేయమని చెప్పేసా.. లంచ్ టైం అయిపోవడంతో టిఫిన్ సెంటర్లో రద్దీ కాస్త తగ్గింది. కూర్చున్న చోటు నుంచి లేవడానికి కూడా నాకు కాళ్ళాడడం లేదు. కౌంటర్ దాకా వెళ్ళి టోకెన్ తెచ్చుకోకుండా కుర్రాణ్ణి పిలిచి ఇంకో ఐటం తెప్పించుకున్నా.. ఓ

గంటసేపు దాంతో గడచిపోయింది.. కానీ ఎంతసేపిలా? ఏమో నాకే తెలీదు.. ఎంతసేపటికీ నేను బయటకి రాకపోతే నాకోసం..కాదు కాదు నా ప్రాణాల కోసం కాచుక్కూర్చున్న వాళ్ళు విసిగి వెళ్ళి పోతారని నా పిచ్చి ఆలోచన..డౌట్ లేదు..నేను కాలు బయట పెట్టడం ఏ చెట్టు చాటునుంచో వాళ్ళొచ్చి గద్దలా నా ప్రాణాలు తీసెయ్యడం ఖాయం.. వీల్లేదు.. వాళ్ళకా ఛాన్స్ ఇవ్వొద్దు. చూసీ చూసీ నేను బయటకు రావడం లేదనుకున్నారో ఏమో.. మరో ఇద్దరు లోపలికొచ్చారు.. మళ్ళీ నావైపు చూపించుకోవడం... మాట్లాడుకోవడం.. జీవితంలో మొదటిసారి ప్రాణ భయం ఎంత భయంకరంగా ఉంటుందో తెలిసింది.. ఈలోగా మళ్ళీ మా అవిడ ఫోన్..ఈసారి తప్పనిసరై తీసి " హలో " అన్నా.."ఏమండీ.. ఆఫీసులో బిజీనా, మధ్యాన్నమేమైనా తిన్నారా? "అనడిగింది.. పాపం తన ఆత్రం తనది.. "నువ్వెక్కడున్నవు? "అని నేనడిగిన ప్రశ్నకి "ఇంకెక్కడుంటానండీ, ఇంట్లో.." కాస్త అయోమయంగా చెప్పింది.. "అది కాదే, తలుపులేసుకుని లోపలే ఉండు. నేనొచ్చి పిలిస్తే గాని తలుపు తియ్యొద్దు.. "కంగారుగా చెప్పాను. "అదేమిటండీ? అసలు విషయమేమిటీ? " అంది. నేనిక్కడ జరుగుతున్న సీన్ మొత్తం చెప్పా. "హయ్యో, ఓనర్లకంత బ్యాక్ గ్రౌండ్ ఎక్కడిదండీ? వాళ్ళున్నదే ఇద్దరు ముసలి పీనుగులు, వాళ్ళ అబ్బాయెక్కడో అమెరికాలో ఉంటాడాయె. .." అంటూ ఇంకా ఏదో చెప్పబోయింది..నాకు చిరాకేసింది..నేనేది మాట్లాడినా తనది ప్రతిపక్ష స్థానమే..ఏమంటుంది..మీవన్నీ అర్థం లేని భయాలు.. అని కొట్టి పారేయడమో,లేక ఇంకేదైనా ఉచిత సలహా పారెయ్యడమో చేస్తుంది..అనిపించి " చెప్పింది చెయ్..మనుషుల్ని నమ్మలేం తెల్సా ఇక్కడ నన్నూ, అక్కడ నిన్నూ లేపేయడానికి ఓనర్ల ప్లాన్ కావచ్చు తెల్సా? "చెప్పి ఫోన్ పెట్టేస..ఇడ్లీ, దోశ..వడ, పూరీ ఐటంస్ అన్నీ తెప్పించుకోవడం, లోపలికి తోసెయ్యడం ఎలగోలా అయిపొయ్యాయి.. ఆఫీసు పక్కనే ఉన్న టిఫిన్ సెంటర్ కావడాన ఉన్న పరిచయం తో కౌంటర్లోని వ్యక్తి అడిగాడు " ఏం సార్ ఈరోజు మా టిఫిన్ సెంటర్లో ఐటంస్ అన్నీ టేస్ట్ చెయ్యాలని బాక్స్ తెచ్చుకోలేదా ఏమిటి? " ... " వీడొకడు, పిల్లికి చెలగాటం, ఎలక్కి ప్రాణ సంకటం.. అయినా వీడికెందుకివన్నీ? " అనుకున్నా..అప్పటిదాకా రక్షణ కవచంలా ఉన్న టిఫిన్ సెంటర్లోంచి బయట పడాల్సిన టైం రానే వచ్చింది..వాళ్ళు పాత్రలన్నీ కడిగేసి హోటల్ కట్టేసే టైం అయ్యింది.." నువ్వుండేది మా కాలనీలోనే కదా..కాస్త నన్ను మా ఇంటి దగ్గర దిగబెడతవా? హోటలతన్ని దీనంగా అడిగా.." దానికతడు ఆశ్చర్యంగా. " ఏం సార్, బాక్సే కాదు వెహికల్ కూడా తేలేదా ఈరోజు ?" అనడిగాడు. " అదీ..అదీ.. తెచ్చా కానీ అఫీసులోనే ఉంది.. అంతకంటే ఏం చెప్పాలో అర్థం కాలేదు.. వాడికి నాఫీలింగేమిటో అర్థం కావడం లేదు.. సాధారణంగా తలుపులేసే దాకా టేబిల్స్ పై వాలిపోయిన కస్టమర్లను బయటకి పంపే సీన్లు బార్లలో తెలుసు..కానీ ఇదేమిటాని వాడి ఆశ్చర్యం కావచ్చు. ఇక తప్పని సరై విషయమంతా చెప్పేసాను..వాడి ఆశ్చర్యం కాస్తా నవ్వుగా మారింది. నా భయం వీడికి కామెడీ అయిపోయింది అనుకుంటూండగానే వాడు " సార్ ఒక్కసారిటు వస్తారా " అన్నాడు. " ఏమిటి " అంటూ వాడి వెనకాలే నడిచా. వాడిప్పుడు సరిగ్గా ఆ ఆగంతకులు నిల్చున్న చోటే ఆగాడు. " ఒక్క సారి మీరు కూర్చున్న టేబిల్ వైపు చూడండి " అంటూ వేలుపెట్టి చూపించాడు. అటుకేసి చూసిన నాకు అప్పటి దాకా నన్ను వెంటాడిన భయానికి కారణం కనిపించింది. అక్కడ నిలువెత్తు మెనూ బోర్డు నన్నే వెక్కిరిస్తున్నట్టుంది. సీన్ మొత్తం నాకర్థమైపోయింది..వాళ్ళెవరో ఒకరికొకరు చూపించుకున్నది నన్ను కాదా? ఏ టిఫిన్ ఆర్డర్ చెయాలాని మాట్లాడుకున్నరా? ఛ, ఎంత సిల్లీగా భయపడ్డానూ...ఇక అక్కణ్ణుంచెలా బయట పడ్డానో నాకే తెలీదు.. హోటల్ వాళ్ళముందు ఫూల్ నవడం అయిపోయింది.. ఇక ఇంటి దగ్గర మా అవిడ ముందు మిగిలింది.......